ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

భద్రాద్రి

కొత్తగూడెం

శనివారం 19 ఆగస్టు 2017



రాజగోపురాన రవితిలకం

సుమధుర దృశ్యం

- చిత్రం వేవేల భావాల సమాహారం
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

సెంటర్‌స్ప్రెడ్‌లో

ఒక చిత్రం.. వేనవేల భావాల సమాహారం. ప్రకృతి సోయగం.. శ్రమైక సౌందర్యం.. నది పరవళ్లు.. కొత్త చివుళ్లు తొడిగే వృక్షాలు.. ఒక్కటేమిటి కెమెరాలో బంధి అయ్యే ప్రతి చిత్రం ఒక సుమధుర దృశ్యమే. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' విలేకరుల చిత్రాలు.. మీకోసం..

లక్ష్మీతాయారు అమ్మవారికి

పుష్పార్చన

- భారీగా హాజరైన మహిళా భక్తులు
- మంగళహారతుల సమర్పణ

11



అమ్మవారికి పుష్పార్చన చేస్తున్న అర్చకులు

హైటెన్షన్



ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందిన లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండకు చెందిన పురుషోత్తం

మూడేళ్లలో విద్యుత్‌షాక్‌తో మరణించిన వారు, గాయపడిన వారు..

సంవత్సరం	ఖమ్మం	భద్రాచలం	సత్తుపల్లి	కొత్తగూడెం
2015-16	7	2	3	4
2016-17	13	5	8	14
2017-18	5	2	2	5

విద్యుత్ ప్రమాదాల్లో మృత్యువాత పడిన పశువుల సంఖ్య

సంవత్సరం	ఖమ్మం	భద్రాచలం	సత్తుపల్లి	కొత్తగూడెం
2015-16	43	16	84	56
2016-17	38	02	94	58
2017-18	23	10	33	12

- మృత్యుపాశాలుగా కరెంటుతీగలు
- విద్యుదాఘాతంతో మృత్యువాత పడుతున్న ప్రజలు
- మూడేళ్లలో 65 ప్రమాదాలు
- ఇరు జిల్లాల్లో 469 పశువులు బలి
- ఇప్పటి వరకు రూ.కోటిన్నర పరిహారం



వెలుగులు అందించే కరెంటు.. చీకట్లు మిగులుస్తోంది. ఇళ్లు, పొలాల దగ్గర ఉండే విద్యుత్ తీగలు యమపాశాలుగా మారుతున్నాయి. జనావాసాలకు దూరంగా ఉండాల్సిన హైటెన్షన్ వైర్లు ప్రజలను టెన్షన్‌కు గురిచేస్తున్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. ప్రజల అవగాహన లోపం కారణంగా పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పలు ఘటనల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మూడేళ్లలో ఇరు జిల్లాల్లో జరిగిన ప్రమాదాల సంఖ్య మరింత ఆందోళన రేకెత్తిస్తోంది.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం

11



విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన కల్లూరు మండలం యజ్ఞనారాయణ పురం రైతు శ్రీనివాసరావు (ఫైల్)



ఈ పాస్ గండం!

- రిజిస్ట్రేషన్ విషయంలో కళాశాలల తాత్సారం
- ఫీజు, స్కాలర్‌షిప్‌లకు ముప్పు
- నమోదు చేయించుకోవాల్సినవి 127
- ఇప్పటి వరకు చేయించుకున్నవి 70
- 30తో ముగియనున్న గడువు

11

ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం ప్రభుత్వం ఏటా రూ.వందల కోట్లు ఖర్చు చేస్తోంది. కళాశాలల నిర్వాహకుల నిర్వాకం ఫలితంగా సర్కారు సొమ్ము పక్కదారి పడుతోంది. ఈ నేపథ్యంలో పారదర్శకత కోసం సర్కారు 'ఈ పాస్' విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఇందులో రిజిస్ట్రేషన్ చేయించుకున్న కళాశాలలకే రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని నిర్ణయించింది. దీనికి ఈ నెల 30 వరకు గడువు విధించింది. కానీ జిల్లాలో 127 కళాశాలలకు గానూ 70 కాలేజీలే రిజిస్ట్రేషన్ చేయించుకోవడం గమనార్హం.

- మణుగూరు



తాలిపేరు గేట్లు ఎత్తిన దృశ్యం

ఎడతెరిపిలేని వాన

- జిల్లావ్యాప్తంగా ముసురు
- చెరువులకు జల కళ..

16

సకల ప్రాణకోటిలో మానవజన్మే ఉత్తమం

శ్రీకాళీ వనాశ్రమ పీఠాధిపతులు
యోగిని చంద్రకాళీ ప్రసాద మాతాజీ



మధిర: జంతూనామ్ నరజన్మదొర్లభం అను నానుడిని అనుసరించి సకల ప్రాణకోటిలో ఉన్న 84లక్షల జీవ రాశుల్లో మానవజన్మ ఉత్తమమైనదని శ్రీకాళీ వనాశ్రమ పీఠాధిపతులు యోగిని చంద్రకాళీ ప్రసాద మాతాజీ తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చివరి శ్రావణ శుక్రవారాన్ని నిర్వహించిన కార్యక్రమంలో మాతాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. తొలుత మాతాజీకి ఆలయకమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌సెంటర్ వద్ద ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రదర్శనగా వర్తక సంఘం కళ్యాణమండపం వద్దకు చేరుకున్నారు. అనంతరం భక్తులనుద్దేశించి మాతాజీ అనుగ్రహభాషణం, ఆధ్యాత్మిక ఉపన్యాసం చేశారు. జీవులు పురాకృతముగా చేసిన పాపపుణ్య ఫలాలతో ఉత్తరోత్రజన్మలు పొందుచూ విశిష్టమైన, పవిత్రమైన అలభ్యయోగప్రదమైన మానవజన్మకు వచ్చినట్లు తెలిపారు. అటువంటి జీవుడు పునర్జన్మరాహిత్యమును, జననమరణ బంధవిముక్తిని పొందగోరుచున్నాడని తెలిపారు. అందుకు నీతివంతమైన ప్రవర్తనతోపాటు ధర్మాన్ని కాపాడుతూ ధర్మబద్ధంగా జీవిస్తే భగవంతుడి అనుగ్రహం లభిస్తుందన్నారు. దేవుడు ఒక్కడేనని వివిధ శ్రీకృష్ణుడు, విష్ణువు, శ్రీరాముడు, అమ్మవార్లు అను వివిధ పేర్లతో మానవుడు విభజించుకొని పూజిస్తున్నారని తెలిపారు. ఎవరిని పూజించినా ధర్మబద్ధంగా ఉంటే భగవంతుడి అనుగ్రహం లభిస్తుందని తెలిపారు.

ఎస్ఎంసీల బలోపేతానికి మార్గదర్శకాలు..



బోనకల్: పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీల బలోపేతానికై రాష్ట్ర విద్యాశాఖ తగు మార్గ దర్శకాలను జారీ చేసింది. ఇందుకు సంబంధించి ఆర్‌సీనెం.382/ ఎస్ఎస్ఏ/ సీఎంవో/ టీ4/2016 ద్వారా తగు సూచనలను విద్యాశాఖాధికారులకు స్పష్టం చేసింది. చైల్డ్ ఇన్ఫో వెబ్‌సైట్‌లో విద్యార్థుల పేర్లు, ఆధార్ నెంబర్లతో పాటు ఎస్ఎంసీ సభ్యుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను పొందుపరచాలి. మండల, జిల్లా స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలి. పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక సమావేశాలను నిర్వహించి వారికి హ్యాండ్‌బుక్‌లు ఇచ్చి చైతన్యపరచాలి. పాఠశాలకు, సమాజానికి మధ్య వారధిలా పనిచేసి అందరిని బడులలో భాగస్వామ్యం కల్పించేలా చూడాలి. పాఠశాలల ఆధునికీకరణ కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు సంప్రదించాలి. ప్రత్యేకంగా పంచాయతీలు, మండల పరిషత్‌లను పాఠశాలల అభివృద్ధిలో సహకారం అందించాలి. విద్యార్థులకు నాణ్యమయిన విద్యనందించేలా ప్రతీఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలి.

ప్రభుత్వ ఉద్యోగమే
లక్ష్యంగా కష్టపడ్డా..

పుల్లా నతానియేలు,
ఏఎస్‌డబ్ల్యువో, భద్రాచలం



- భద్రాచలంటౌన్

ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే దృఢ సంకల్పంతో ఇంటర్ చదివే రోజుల్లో రోజుకు 12 కి.మీ. కాలినడకన వెళ్లిమరీ కష్టపడి చదువుకున్నానని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుల్లా నతానియేలు అన్నారు. తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనప్పటికీ తనను చదివించారన్నారు. కష్టాల నడుమ వసతిగృహాల్లో చదువుకున్నానని, అదే హాస్టల్‌కు ఏఎస్‌డబ్ల్యువోగా విధులు నిర్వహించడం తన అదృష్టమన్నారు. 'ఆంధ్రజ్యోతి' ఆత్మీయ పలకరింపుతో మాట్లాడారు. ఆ సంగతులు మీకోసం..

వ్యవసాయ కూలీ కుటుంబం

ఒకప్పటి కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ మా సొంతూరు. తల్లిదండ్రులు రాజమ్మ, సామ్‌లు పూర్తి నిరక్షరాస్యులు, వ్యవసాయ కూలీ కుటుంబం. ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కాచెల్లెళ్ల. పూర్తిగా చదువుకోలేని పేద కుటుంబం మాది.

అమ్మ రాజమ్మ, అన్న దానియేలు ప్రోత్సాహం

అమ్మ రాజమ్మ చదువుకోవాలని ప్రోత్సహించారు. ఎప్పుడు చదువుకోవాలని కూలి పనులు చేసిన ఆ కష్టాన్ని చేయవద్దని చెప్పేవారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండాలని సోదరుడు దానియేలు నా ఇంటర్ చదువులకు జీతానికి ఉండి డబ్బు ఇవ్వడం జీవితంలో మరిచిపోలేను.

12 కి.మీ. కాలినడకన కాలేజీకి వెళ్లాను

ఇంటర్లో చదువుకొనేందుకు ఉప్పల్ నుంచి హజూరాబాద్ కాలేజీకి 12 కి.మీ. కాలినడకన వెళ్లి మరీ చదువుకున్నాను. అంతగా బస్సు సౌకర్యం ఉండేది. బస్సు లేకపోతే కాలేజీ మానేయకుండా మా బ్యాచ్ కాలినడకన వెళ్లేవాళ్లం.

తొలి ఉద్యోగం హాస్టల్ వార్డెన్

హాస్టల్‌లో చదివా. మా కుటుంబం మగవారిలో నేనొక్కడినే చదువుకున్నాను. టీటీసీ పూర్తి కాగానే హాస్టల్‌లో వార్డెన్‌గా ఉద్యోగం రావడం గర్వంగా ఉంది.

చదివితే వెలుగొస్తది..

మా అక్కయ్య దెబోరా కుమారుడు డా. ఎం.దయానిధి మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా కలెక్టరుగా పని చేస్తున్నాడు. నా భార్య గృహిణి. ముగ్గురు అమ్మాయిలు. ఇద్దరు అబ్బాయిలు సంతానం. చదువుతోనే ఏదైనా సాధ్యం.



చినుకుల దిగులు లేదిక..!

ద్విచక్ర వాహనాలకు రెయిన్ అంబ్రెల్లాలు

అందుబాటు ధరల్లో, స్థానిక మార్కెట్‌లో..

సెల్‌ఫోన్లకూ రక్షణ కవచాలు



- ఖమ్మం అర్బన్

వర్షాకాలంలో ద్విచక్ర వాహనదారుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఒక వైపు బండి తడుస్తుండటం, ఒంటిపై దుస్తులు తడిచి అసౌకర్యంగా మారటంతోపాటు విలువైన సెల్‌ఫోన్ సైతం తడిచి పాడై పోతుండటం సర్వ సాధారణం. తడవటం వల్ల సాధారణ జలుబు జ్వరాలు వంటి అనారోగ్యాల నుంచి నెమ్ము వంటి శ్వాస సంబంధిత రోగాల బారిన పడుతుండటమూ తెలిసిందే. వర్షాకాలం నెలల తరబడి కొనసాగే ఈ సమస్య ద్విచక్ర వాహన దారులందరికీ అనుభవమే.. వానలో ప్రయాణం ఎంత వాయిదా వేసుకున్నా అవసరాల రీత్యా కొన్నిసార్లు ప్రయాణించక తప్పని పరిస్థితి . ఈ నేపథ్యంలో విపణిలోకి ద్విచక్ర వాహనాలకు రెయిన్ అంబ్రెల్లాలు వచ్చాయి. చూడచక్కని రంగుల్లో, అందుబాటు ధరల్లో మార్కెట్‌లో ఉన్నాయి. పరిమిత వేగంతో ప్రయాణించే వారికి ఇవి ఎంతో సౌకర్యవంతంగా ఉన్నాయి.

వర్షం నుంచి రక్షణ పొందడానికి ఆధునిక రక్షణ పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ద్విచక్ర వాహనాలకు గొడుగుల్లాంటి పై కప్పులు, సెల్ ఫోన్లకు రక్షణ తొడుగులు మార్కెట్‌లో లభ్యం అవుతున్నాయి. ద్విచక్ర వాహనాలకు వాన నుంచి ర క్షణ కల్పించేందుకు రెండు విధాలైన వస్తువులు లభిస్తున్నాయి. ఒక రకం ద్విచక్ర వాహనం ముందు నుంచి వెనుక వరకు పూర్తిగా పైభాగమంతా కప్పేసే విధంగా ఇంద్ర ధనస్సు ఆకృతిలో ఉండగా మరొక రక్షణ పరికరం గొడుగు ఆకృతిలో లభ్యం అవుతోంది.. మొదటి రకం రక్షణను ద్విచక్ర వాహనం హ్యాండిల్ పై నుండి పందిరి వేసినట్లుగా వెనుక క్యారేజ్ వరకు కప్పి ఉంటుంది.. దీనిని పారదర్శకమైన ప్లాస్టిక్ కవర్ తో తయారు చేయటంతో ఎదురుగా వచ్చే వాహనాలు, రోడ్లు వాహన చోదకులకు యథావిధిగా కనిపిస్తాయి. పెద్ద జల్లు కొడితే పక్క బాగాలు కొంత తడిచినా ముఖ్యంగా తలకు, జేబుల్లోని సెల్ ఫోన్లకు రక్షణ ఉంటుంది. మరొక డిజైన్ గొడుగును పోలి ఉంటుంది. కురిసే వర్షం గొడుగుపై పడి వెనక్కి జారి పోయే విధంగా రూపొందించారు.

రంగు రంగుల్లో..

ద్విచక్ర వాహన చోదకులను వర్షం నుండి రక్షించే ఈ కవర్లు రకరకాల రంగులు, పలు రకాల నాణ్యతలో లభ్యం అవుతున్నాయి.. స్కూటీ, స్కూటర్, మోపెడ్, బుల్లెట్, తదితర వాహనాలు వాటి రంగులకు నప్పే విధంగా వీటిని ఎంచుకోవచ్చు..

పరిమిత వేగానికి లోబడే.

గొడుగు ధరించి బయట నడిచే సమయంలో బలమైన గాలి వీచి చేతిలో గొడుగు ఎగిరి పోవటం, లేదా వెనక్కు తిరిగి పోతుండటం తెలిసిందే.. ద్విచక్ర వాహనాలకు అమర్చే గొడుగుల్లాంటి కవర్లకు సైతం ఆ సమస్య ఉంది..ఈ కవర్లు పరిమిత వేగానికి లోబడే రక్షణ నిస్తాయి. 40 కిలో మీటర్ల వేగానికి లోబడే ఇవి అమర్చిన విధంగా ఉంటాయి వాహన వేగం అధికంగా ఉంటే కవర్లు చిరిగి పోవటం, లేదా దిశ మారటం వంటి సమస్యలు ఉంటాయి.

వానకే కాదు..

ఈ రక్షణ కవర్లు కేవలం వర్షానికే కాదు.. ఎండ నుండి కూడా రక్షణ కల్పిస్తాయి.. ఎండ సమయంలో బయటకు వచ్చినపుడు ప్రమాదకర అల్ట్రా వయోలెట్ కిరణాలు ఒంటిపై పడకుండా ఈ కవర్లు నిరోధిస్తాయి.

ధరలు ఇలా..


ఈ కవర్ల ధరలు రంగులు, డిజైన్ , నాణ్యతలను బట్టి రూ. 899, 9999, 1199, 1599 నుంచి 1999 వరకు ఉన్నాయి.. ఈ వస్తువులు ఖమ్మం నగరంలో అతి కొద్ది సంఖ్యలోనే కనిపిస్తున్నాయి. మార్కెట్‌లోకి పూర్తి స్దాయిలో అందుబాటులో రాని కారణంగా యువత ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు.



సెల్‌ఫోన్ తొడుగులు..

వర్షాకాలంలో మరొక ప్రధాన సమస్య సెల్ ఫోన్లు తడిచి పాడవటం, అతి సున్నితమైన గాడ్జెట్లు కొద్ది పాటి నీళ్ల పడినా సరే పనికి రాకుండా పోతుంటాయి.. సెల్ ఫోన్ వానకు తడవకుండ రక్షించేందుకు మనం ఇప్పటి వరకు ఏదైనా పారదర్శకమైన ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి ఉంచుతున్నాము.. సరిగ్గా అదే విధంగా ఆధునిక కవర్లు అందుబాటులోకి వచ్చాయి.. చాలా తక్కువ బరువుండే ఉండే ఈ కవర్లు సెల్ ఫోన్‌ను వర్షం బారినుంచి పూర్తిగా రక్షిస్తాయి.. పారదర్శకమైన కవర్ కారణంగా.. ఫోన్‌ను కవర్ లో ఉంచే మాట్లాడగలగే విధంగా, నెంబర్ డయల్‌తోపాటు తదితర అన్ని ఫీచర్లను యథావిధిగా ఆపరేట్ చేసుకునే విధంగా ఉంది.. వీటి ధరలు రూ. 100 నుంచి రూ. 300 వరకు ఉన్నాయి.

మినీ లోకం



80 వేలమందికి చిన్నారులకు ఎంఆర్

ఆర్బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ వినోద్

జూలూరుపాడు: జిల్లాలో సుమారు 80 వేల మందికి చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా టీకాలను అందించామని ఆర్బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ పోటు వినోద్ తెలిపారు. శుక్రవారం జూలూరు పాడులోని సాధన పాఠశాల, పీహెచ్‌సీలలో ఏర్పాటు చేసిన ఎంఆర్ వ్యాక్సిన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యాన్ని చేరుకునేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలల్లో, అంగన్‌వాడీల్లో ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నామన్నారు. వ్యాక్సిన్ వేయించాలని కోరుతూ ఒక రోజు ముందు గానే ఆహ్వానపత్రాలను చిన్నారుల తల్లిదండ్రులకు అందజేస్తున్నామని,ఈ టీకాతో చిన్నారులకు ఇబ్బందులు తలెత్తవన్నారు. ప్రతిబుధ, శనివారాల్లో వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొనాలని వైద్యసిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఇమ్యునైజేషన్ జిల్లా సహాయ అధికారి నాగభూషణం, సీహెచ్ఓ పాపయ్య, వైద్యులు గీత, శ్రీధర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.



వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న వినోద్

ములకలపల్లి : మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దయానందస్వామి ములకలపల్లిలో పరిశీలించారు. సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల్లో వ్యాక్సిన్ తీరును తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా అదనపు వైద్యాధికారి సింగరాజు, మండల వైద్యా. ధికారిణి స్వాతిశ్రీ, ప్రియత, హెచ్ఈఓ ఎస్. వెంకటేశ్వర రావు, ఏఎన్ఎం సిబ్బంది, ప్రధానోపా ధ్యాయులు స్వరూపరాణి, రేణుకా దేవి, భద్రు పాల్గొన్నారు.

భద్రాద్రి వంతెన నాణ్యతలో రాజీలేదు

జాతీయ రహదారుల ఈఈ పద్మనాభరావు

భద్రాచలంటౌన్: గోదావరి రెండో బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీలేదని జాతీయ రహదారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఈఈ) పద్మనాభరావు పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. గోదావరి బ్రిడ్జి నిర్మాణాన్ని ఆర్వీ కన్సల్టెంట్స్‌కు పర్యవేక్షణ నిమిత్తం అప్పగించామని, గోదావరి బ్రిడ్జి నిర్మాణంలో కాంట్రాక్టర్‌కు కొత్త సెంటరింగ్ విధానానికి సరైన సాంకేతిక కార్మికులు లేకపోవడంతో ఆపియర్‌ప్లంబ్‌కు రాలేదని తెలిపారు. కాంట్రాక్టర్ దానిని తొలగించడానికి మెథడాలజీ ఆర్వీ కన్సల్టెంట్‌కు సమర్పించినట్లు తెలిపారు. దీనిని గుర్తించి ఆర్వీ కన్సల్టెంట్ ఆపియర్‌ను తొమ్మిది మీటర్ల ఎత్తు వరకు తొలగించాల్సిందిగా కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతుండటంతో పీయర్ నిర్మాణం స్లిప్‌ఫామ్ అనే వేగవంతమైన సెంటరింగ్ విధానంతో నిర్మించాలని నిర్ణయించినట్లు ఆ ప్రకటనలో వివరించారు. ఈ విధానానికి కాంట్రాక్టర్ మెథడాలజీ సమర్పించారని, ఆర్వీ కన్సల్టెంట్ ఆమోదించారన్నారు.పరిశీలించిన ఆర్వీ కన్సల్టెంట్ ఆపియర్‌ను తొలగించడానికి అనుమతులు ఇచ్చారన్నారు. ఈ క్రమంలో తొమ్మిది మీటర్ల ఎత్తు గల పీయర్‌ను తొలగించినట్లు ఆయన చెప్పారు. బ్రిడ్జి నిర్మాణ నాణ్యతలో విషయంలో ఏమాత్రం రాజీపడవద్దని కాంట్రాక్టర్‌ను, కన్సల్టెంట్‌ను హెచ్చరించినట్లు ఈఈ తెలిపారు.

'ఇన్‌స్పైర్ గడువు 15వ తేదీకి పెంపు'

కొత్తగూడెంఅర్బన్: ఇన్‌స్పైర్ మనాక్ నామినేషన్స్ గడువు సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా విద్యా శాఖాధికారి ఎస్‌సీహెచ్‌వీ. హయగ్రీవాచారి తెలిపారు. ఇప్పటి వరకు నామినేషన్స్ చేయని పాఠశాలలు తక్షణమే పూర్తి చేయాలని, ఇది చివరి అవకాశమని పేర్కొ న్నారు. ప్రతిపాఠశాల తప్పని సరిగా ఇన్‌స్పైర్ నామినేషన్స్ పూర్తి చేయాలని డీఈవో ఆదేశించారు.

సెప్టెంబర్‌లో సౌత్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్స్

సెప్టెంబర్ రెండోవారంలో జిల్లా స్థాయిలో సౌత్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఈవో తెలిపారు. ఈఫెస్టివల్ బెంగ ళూరులోని విశ్వేశ్వరయ్య ఇండస్ట్రీల్ అండ్ టెక్నాలజీకల్ మ్యూజియం ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. మెయిన్‌థీమ్ సైన్స్ అండ్ సొసైటీ అంశంపై ఉంటుందని, సైన్స్ డ్రామా తప్పనిసరిగా గ్రీన్‌ఎనర్జీ, డిజిటల్ ఇండి యా, స్వచ్ఛభారత్, క్లీనింగ్ ఆఫ్ రివర్స్ అనే అంశాలకు సంబంధించి ఉండాలని అన్నారు. ప్రతిపాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా ఒక డ్రామా ప్రదర్శించా లన్నారు. ఈ డ్రామాలో 8 మంది కంటే తక్కువ మంది పాల్గొనాలని, సైన్స్‌కి సంబంధించిన డ్రామా వివరాలు 9247296012 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

'హామీల అమల్లో ప్రభుత్వ విఫలం'

అశ్వాపురం: గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సీఎం కేసీఆర్ అమలు పర్చలేక పోయారని లంబాడా హక్కుల పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు బి. రమేష్ నాయక్ ఆరోపించారు. శుక్రవారం అశ్వాపురంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గిరిజనులు 10శాతం ఉంటే 6 శాతం మాత్ర మే అమలవుతున్నాయన్నారు. సమావేశంలో నాయకులు నరేష్‌నాయుడు, రాజునాయక్, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు

●సత్యభాస్కర	జయజానకి నాయక
●సీతారామ	ఫిదా

'కస్తూర్బా'లో పుస్తకాల పంపిణీ



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నదృశ్యం

పినపాక: మండలంలోని ఐలాపురం కస్తూరిబా పాఠశాలను శుక్రవారం పినపాక వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, ప్రజా ప్రతినిధులు సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న మెనూను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణంతా తిరిగి పరిసరాలను పరిశీలించారు. సౌకర్యాలు బేష్ అని ఎటువంటి ఇబ్బందులు లేవని ఉపాధ్యాయులు వైస్ ఎంపీపీకి వివరించారు. కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఉడుముల లక్ష్మీరెడ్డి, నాయకులు నాగభూషనం, వెంకటేశ్వరరావు, కొర్సా బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎడతెరిపిలేని వాన

- పరుగులు తీస్తున్న వాగులు, వంకలు
- ఏజెన్సీ గ్రామాల్లో రాకపోకలకు అవస్థలు
- జోరందుకుంటున్న వరినాట్లు

గుండాల: రెండు రోజులుగా మండలంలో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుంది. దాంతో మండలంలోని మల్లన్నవాగు, కిన్నెరసాని, నడివాగు, దున్నపోతుల వాగులు ప్రవహిస్తున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి చినుకులు రాలుతుండడంతో, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లుటకు ఇబ్బందులు పడ్డారు. వరినాట్లు వేయుటకు సిద్ధపడిన రైతులు వర్షంరాకతో, నాట్లు వేయలేదు. ప్రవహిస్తున్న వాగులలో ప్రజలు ప్రమాదభరితంగా దాటి గమ్యస్థానాలకు చేరుకున్నారు. గుండాలకు నిత్యవసర వస్తువులకు వచ్చిన జనంవాగులు దాటలేక ఇబ్బందులు పడ్డారు.

జోరుగా వరినాట్లు

గుండాల: భారీవర్షాలకు చెరువులు, కుంటలు నిండడంతో, వరినాట్లు జోరందుకున్నాయి. మండలంలోని గుండాల ఊర చెరువు, ముత్తాపురంలోని నిమ్మవాగు, సాయన పల్లిలోని భీమునిపాదం, జగ్గాయిగూడెంలోని కిష్టాయి చెరువులు నిండు కుండలా ఉన్నాయి. దాంతో రైతులు వరినాట్లు వేయుటకు సిద్ధపడ్డారు. దాంతో మండలంలో కూలీల కొరత ఏర్పడింది. నాట్లు వేయుటకు రైతులు దమ్ములు చేసుకుని, కూలీల కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ ఏడాది పరిస్థితి కాస్త మెరుగయ్యింది.



నాట్లువేస్తున్న కూలీలు

ఆళ్లపల్లి మండలంలో..

మండలంలోని రైతులు వరినాట్లుకు సిద్ధమవుతున్నారు. మర్కోడులోని ఎర్ర చెరువు, రేగడిచెరువు, సుద్దరేవు చెరువు, ఆళ్లపల్లిలోని మద్దుల చెరువు, ఎర్రచెరువులు భారి వర్షాలకు నిండాయి. దాంతో ఆయకట్టు రైతులు వరినాట్లు వేసేందుకు దమ్ముచేస్తున్నారు. మండలంలో 50శాతం వరినాట్లు పూర్తికాగా, మిగిలిన నాట్లు మరో వారంలో పూర్తిచేసేందుకు సిద్ధమవుతున్నారు.



పొలంలో దమ్ముచేస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికి బుడగజంగాల ధర్నా

మణుగూరు: తమకు ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీఎస్‌పి) ఆధ్వర్యంలో శుక్రవారం బేడబుడగజంగాలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కూనవరం రైల్వేగేట్ ప్రాంతంలో నివాసముంటున్న బుడగ జంగాలు అక్కడ నుంచి వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సంప్రదాయ వాయిద్యాల నడుమ మూడు కిలోమీటర్లు ప్రదర్శన నిర్వహించి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నా రు. అక్కడ సుమారు గంట పాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు ముత్తయ్య ప్రసంగించారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాచేస్తున్న బుడిగ జంగాలు

దబ్బనూతల గిరిజనుడి అదృశ్యం

దుమ్ముగూడెం: మండలంలోని దబ్బనూతలకు చెందిన గిరిజనుడు తామ జోగారావు బుధవారం తప్పిపోయాడు. ఈనెల 16న క్రైస్తవ మహాసభలకు ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లికు భార్య, పిల్లలతో కలిసి వెళ్లిన జోగారావు అక్కడ నుంచి కనిపించకుండా పోయాడు. సెల్‌ఫోన్ సైతం స్విచ్ ఆఫ్ వస్తుండడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. దబ్బనూతల నుంచి ఆరుగురు కలసివెళ్లగా, అందరూ తిరిగి వచ్చారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు భార్య జయలక్ష్మి తెలిపారు.

వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన డీఎంహెచ్‌వో



టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో

దుమ్ముగూడెం: ఎంఆర్ వ్యాక్సినేషన్ అందిస్తున్న తీరు ను జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.దయానంద స్వా మి శుక్రవారం పరిశీలించారు. సీతానగరం, చిననల్లబల్లిలో టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. అందరికీ అందేలా చూడాలని అన్నారు. కాగా సీతారాంపురం యూపీ ఎస్‌లో వ్యాక్సినేషన్‌ను ఎంఈవో సమ్మయ్య ప్రారంభించారు. కార్య క్రమంలో డా.నరేష్‌కుమార్, డా.రవీందర్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

మైనార్టీ పాఠశాలలో రూబెల్లా టీకాలు

బూర్గంపాడు: మండల కేంద్రమైన బూర్గంపాడులోని గురుకుల మైనార్టీ పాఠశాలలో శుక్రవారం రూబెల్లా మీజిల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని 86 మంది పిల్లకు ఈ వ్యాక్సిన్ వేసారు. ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం రాజేశ్వరి ఆధ్వర్యంలో ఈ వ్యాక్సిన్ పిల్లలకు వేసారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పాఠశాల రహమ్మద్, సునీత బేగం, ఆశావర్కర్లు తోకల రత్నకుమారి, నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీఆర్‌వోలను వ్యవసాయశాఖలో కలపొద్దు

ఆర్డీవోకు వీఆర్‌వోల వినతి

భద్రాచలంటౌన్: వ్యవసాయ శాఖలో వీఆర్‌వోలను కలపొద్దని భద్రాచలం ఆర్డీవో శివనారాయణరెడ్డికి డివిజన్ గ్రామరెవిన్యూ అధికారుల సంక్షేమసంఘం అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వరరావు వినతిపత్రాన్ని అందజేశారు. రెవిన్యూ శాఖ బలోపేతంలో వీఆర్‌వోల పాత్ర ఎంతో ముఖ్యమైందని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో పూనెం రమేష్, వాసం నర్సింహారావు, జోగారావు ఉన్నారు.

సారపాకలో కుంకుమ పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సారపాక: బూర్గంపాడు మండలం సారపాకలో శుక్రవారం రాష్ట్ర సేవికసమితి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకనొకరికి వాయనాలు ఇచ్చి పుచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు భారీసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

వర్షంతో సంత వెలవెల



నిర్మానుష్యంగా సంత

దుమ్ముగూడెం: మండలంలోని చిననల్లబల్లి వారాంతపు సంత వెలవెలబోయింది. శుక్రవారం ఉదయం నుంచే వర్షం ముసురు పట్టడంతో క్రయ విక్రయాలు పెద్దగా జరగలేదు. జీసీసీ దుకాణం వద్ద మాత్రం నిత్యావసర వస్తువుల కొనుగోళ్లు, ఇప్పపువ్వు విక్రయం జరిగింది.

టీఆర్ఎస్‌తోనే ప్రజాసమస్యల పరిష్కారం: ఎమ్మెల్యే పాయం

మణుగూరు రూరల్: ప్రజాసమస్యలకు పరిష్కారానికి ప్రభుత్వం కృషిచేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మణుగూరులోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దేశంలోనే తెలంగాణాను అభివృద్ధిలో నెంబర్‌వన్ స్థానంలో నిలబెట్టారన్నారు. అందులో భాగంగానే పినపాక నియోజక వర్గానికి వేలకోట్ల రూపాయల నిధులను కేటాయిస్తున్నారన్నారు. నియోజక వర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రజలను చైతన్నపర్చాలన్నారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకని వాటి పరిష్కారానికి కృషి చేయలన్నారు. సమావేశంలో ఏఎంసి ఛైర్మన్ విజయనిర్మల, నాయకులు ముత్యం బాబు, వలసాల రామారావు, కుర్రి నాగేశ్వరరావు, పట్టం రాంబాబు, దుస్సా సమ్మయ్య, ముసలి శ్రీను, కత్తి రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయం

పీవీ కాలనీ రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే నిధులు

మణుగూరు: మండలంలోని సమితిసింగారం పంచాయతీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతం నుంచి కూనవరం రైల్వేగేట్ వరకు బీటీ రోడ్డు మరమ్మతులకు ఎమ్మెల్యే ప్రత్యేకనిధుల నుంచి రూ. 15లక్షలు మంజూరు చేశారని ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు ముత్యం బాబు, వలసాల వెంకట రామారావులు తెలిపారు. కోడిపుంజుల వాగు బ్రిడ్జి దెబ్బతిన్న నేపథ్యంలో ట్రాఫిక్ మొత్తం పీవీకాలనీరోడ్డు గుండా వెళ్లడం వల్ల రోడ్డు మొత్తం గుంతలమయంగా మారి.. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న విషయం ఎమ్మెల్యే పాయం దృష్టికి రావడంతో ప్రత్యేక నిధులు మంజూరు చేశారన్నారు.



కాలనీ రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

'ఆదివాసీల హక్కులను హరించే జీవో 54 ను రద్దుచేయాలి'

భద్రాచలంటౌన్: ఆదివాసీల స్వయం పాలనను హరించే జీవో నెం.54ను రద్దు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు లేఖ పంపినట్లు గోండ్వాన సంక్షేమపరిషత్ రాష్ట్ర కన్వీనరు సోందె వీరయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలో సోడే శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

అల్లూరి విగ్రహావిష్కరణ



విగ్రహావిష్కరణ చేస్తున్న దృశ్యం

చర్ల: చర్లలోని హైస్కూల్ ఆవరణతో శుక్రవారం అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ జరిగింది. ఈ విగ్రహాన్ని చర్ల పెట్రోల్ బంక్ యజమాని ఎరుకొండ హరికిషన్ సొంత ఖర్చులతో ఏర్పాటుచేయించారు. ఎరుకొండ హరికిషన్ ఈవిగ్రహాన్ని ఆవిష్కరించారు. చర్ల సర్పంచి పున్నం జ్యోతీర్మయి, సీవీకేరావు, బీఎస్ఎల్ నర్సింహారావు, కృష్ణారావు, ఆంజనేయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాన ముసురులో భద్రాద్రి

- జలమయమైన వీధులు
- రాకపోకలకు ప్రజల అవస్థ

భద్రాచలం: గత 24 గంటలుగా భద్రాచలంలో ముసురు అలుముకొంది. గురువారం అర్ధ రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు భద్రాద్రిలో పూర్తిగా ముసురు ఉండటంతో జన జీవనానికి తీవ్రఅంతరాయం ఏర్పడింది. మధ్యలో అప్పుడప్పుడు వర్షం పడటం, మళ్లీ ముసురు వాతావరణం నెలకొనడం జరిగింది. పట్టణంలోని రహదారులు వర్షపు నీటితో చెరువులను తలపించాయి. ప్రధానంగా రామాలయం సమీపంలోని కరివెనసత్రం వద్ద, చప్టా దిగువ తదితర ప్రాంతాల్లో నీరు నిలిచింది. మొత్తంగా చూస్తే గత 24గంటల్లో భద్రాద్రి లో 3.4 సెం.మీ.వర్షం కురిసింది. కాగా పేరూరులో 7.6 సెం.మీ. వర్షపా తం నమోదు అయ్యింది. ఇదిలా ఉండగా గోదావరి 15.4 అడుగులు గురువారం సాయంత్రం 6 గంటలకు ఉండగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 15.3 అడుగులకు తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ఎడతెరిపిలేని వర్షంతో సాధారణ ప్రజల జీవనం స్థంభించింది. రోజువారీ కూలీలు ఇబ్బందిపడ్డారు.



అంబేద్కర్ సెంటర్లో వాన దృశ్యం



కరివెన సత్రం వద్ద నిలిచిన నీరు

తుమ్మలను పరామర్శించిన టీఆర్ఎస్ బృందం



తుమ్మల సమక్షంలో చేరిక

దుమ్ముగూడెం: మండల టీఆర్ఎస్ నాయకులు ఇటీవల అనారోగ్యానికి గురైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం హైదరాబాదులో పరామర్శించారు. సీపీఎంలో పదిహేనేళ్లుగా పనిచేస్తున్న బత్తుల శోభన్‌బాబు తుమ్మల సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, లక్ష్మణ్, సర్పంచ్ కణితి సమ్మయ్య, ఎంపీటీసీ రేసు లక్ష్మి పాల్గొన్నారు.

'రహదారుల సమస్యను పరిష్కరించాలి'



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

చర్ల: పాత చర్ల, శ్మశానవాటిక రహదారులు నడవటానికి కూడా వీలు లేకుండా అధ్వానంగా ఉన్నాయని నూతన రహదారులను నిర్మించాలని చర్ల మండల టీఆర్ఎస్ నాయకులు శుక్రవారం వాజేడులో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. సమస్యను పరిష్కరించే విధంగా అధికారులతో మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. టీఆర్ఎస్ నాయకులు పున్నం రామకృష్ణ, బండి వేణు, రంగు నర్సింహమూర్తి పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రారంభించిన ఎస్సై

కరకగూడెం: మండలంలోని చిరుమళ్ల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలను రెండోరోజు కరకగూడెం ఎస్సై రాజ్‌కుమార్ ఆరంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో గొంది వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం కలా వతి, భద్రమ్మ, రమాదేవి, నరసింహారావు పాల్గొన్నారు.

హజ్ యాత్రికుడికి ఆత్మీయ సన్మానం

కరకగూడెం: హజ్‌యాత్ర ఎంతో పవిత్రమైందని ఈ అవకాశం కొందరికి మాత్రమే వస్తుందని దముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జమామజీద్‌లో హజ్‌యాత్రకు వెళ్తున్న డాక్టర్ రియాజ్ వద్దన్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పవిత్రమైన హజ్ యాత్ర సుఖవంతం కావాలని వారు ఆకాంక్షించారు.

గిరిజన రైతులకు కూరగాయల విత్తనాల పంపిణీ

భద్రాచలంటౌన్: గిరిజన రైతులకు బౌ అండ్ యారో సంస్థ నాబార్డు మాతోట ఆధ్వర్యంలో కూరగాయల విత్తనాలను రిటైర్డ్ హార్టికల్చర్ అధికారి పి.వెంకటేశ్వరరావు పంపిణీ చేశారు. శుక్రవారం భద్రాచలంలోని రాజులసత్రంలో 30మంది గిరిజన రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట, దుమ్ము గూడెం మండలాలకు చెందిన గిరిజన రైతులు ప్రత్యేకమైన నాణ్యమైన హైబ్రీడ్ కూరగాయల విత్తనాలతో సాగుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ చిగురుపాటి సదాశివరావు, ఇంజనీరు దిలీప్‌కుమార్, కోఆర్డినేటర్లు కృష్ణవేణి, జమున, హేమలత, రైతులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి విద్యార్థుల ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్: త్రివేణి కళాశాల పూర్వవిద్యార్థిని యాసాని శ్రావ్యశ్రీకి ఆ కళాశాల విద్యార్థులందరూ చదువుకునేందుకు ఆర్థికసహాయం అందజేశారు. శుక్రవారం భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య చేతుల మీదుగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ఆ విద్యార్థినికి అందజేశారు. మార్చి 2017 లో ఇంటర్ ఫలితాల్లో త్రివేణి కళాశాలలో చదివిన విద్యార్థిని యాసాని శ్రావ్యశ్రీ బైపీసీ గ్రూపులో 969మార్కులతో డివిజన్లో టాపరుగానిలిచింది. ఏపీ ఎంసెట్ రాసి, కన్వీనరు కోటాలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ సీటు శ్రావ్యశ్రీకి దక్కింది. ఆర్థిక స్థోమత లేకపోవడంతో కళాశాల విద్యార్థులు కలిసి ఈసాయం అందజేశారు.

యువకుడి ఆత్మహత్య

ఇల్లెందు టౌన్: ఇల్లెందులోని జగదాంబ సెంటర్లోగల వాటర్ ట్యాంకు పిల్లర్‌కు ఉరి వేసుకొని మోసి అర్జున్ (28) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారంరాత్రి చోటుచేసుకుంది. పట్టణంలోని 14వనెం.బస్తీకి చెందిన అర్జున్ మునిసిపాలిటీ వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్నాడు. శుక్రవారం విధులకు హాజరై ఇంటికి వెళ్లాడు. రాత్రిట్యాంకు పిల్లర్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

భూముల వివరాలు పక్కాగా ఉండాలి

- జాయింట్ కలెక్టర్ రాంకిషన్

భద్రాచలం: వీఆర్‌వోలు పనితీరు మెరుగుపర్చుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాంకిషన్ అన్నారు. భద్రాచలం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం డివిజన్‌లో గల భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా జేసీ రాంకిషన్ మాట్లాడుతూ భూముల రికార్డులను పక్కాగా నిర్వహించడంతో వీఆర్‌వోల పాత్రకీ కీలకమన్నారు. రెవెన్యూ రికార్డులు సవ్యంగా ఉంటేనే రైతులకు న్యాయం జరుగుతఉందని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని అన్నారు. దీనికి అనుగుణంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది తగిన రీతిలో పని చేయాలన్నారు. వారసత్వపట్టాలో వారసుల వివరాలు పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్యాచలం ఆర్డీవో బి.శివనారాయణరెడ్డి, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మణుగూరు, తహసీల్దార్లు డివిజన్ లోని వీఆర్‌వోలు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికే టీమాస్ ఫోరం ఏర్పాటు

- జిల్లా నాయకుడు మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలంటౌన్: సంక్షేమ, సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో టీమాస్ ఫోరం ఏర్పాటు చేసినట్లు టీమాస్ ఫోరం జిల్ల నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలో సన్నాహక సమావేశాన్ని గడ్డంస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి హక్కుల సాధన సమస్యల పరిష్కారానిక 280 సంఘాలతో రాష్ట్రంలో టీమాస్ ఫోరం ఏర్పాటు అయినట్లు తెలిపారు. మండలాల్లోనే పాలక అభివృద్ధి కనిపిస్తుంది తప్ప చేతుల్లో లేదన్నారు. ఈనెల 26న కొత్తగూడెం కేంద్రంలో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సామూహిక ప్రజాసంఘాల నాయకులు గడ్డం సుదాకర్, అల్లాడి పౌల్‌రాజు, ఏవీరావు, అలవాల రాజా, గడ్డం శ్రీరామ్, బర్ల రాము, కనుకు శ్రీను, సీహెచ్ నాగముత్యం, బీసీ సంఘాల నాయకులు డా.సత్యం, మహదేవ సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

కరకగూడెం: మండల కేంద్రంలోని కరకగూడెంలో శుక్రవారం సర్దర్ సర్వాయి పాపన్న గౌడ్ 367వ జన్మదిన వేడుకలను కరకగూడెం గౌడ కులస్థుల మండల నాయకులు ముంజాల వసంత రావు గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలమాలలతో కేక్‌కట్ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్దర్ సర్వాయి పాపన్నగౌడ్ బలుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేశారని తెలిపారు. 2014లో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం రాజ్యాంగంలోని 342/1 ఆర్టికల్ విధంగా గౌడకులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల సోమయ్య, వీరగాని సమ్మయ్య, సారా సాంబయ్య, సిరిశెట్టి కలామకర్, పోగు రాము, రామలింగేశ్వరరావు, పాల్గొన్నారు.

అశ్వాపురంలో..

సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం అశ్వాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు గంధసిరి ఉప్పలయ్య, ఉపాధ్యక్షులు గంగరాజు, నాయకులు శ్రీను, చల్లమల్ల వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గంజాయి ఎక్స్‌ప్రెస్!

- 'కోణార్క్' రైలులో ఆగని అక్రమ రవాణా
- 20రోజుల వ్యవధిలో 100కిలోలు పట్టివేత

ఖమ్మంక్రైం: కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటంలేదు.. ఈరైలులో కొద్దిరోజులుగా గంజాయి అక్రమ రవాణా బాగోతం వరుసగా బయట పడుతుండటం తెలిసిందే. శుక్రవారం మధిర రైల్వే స్టేషన్‌లో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం మరో 30కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేవలం 20రోజుల వ్యవధిలో దాదాపు 100కిలోల గంజాయి పట్టుబడటం ఈరైలులో జరుగుతున్న గంజాయి స్మగ్లింగ్ తీరుకు అద్దం పడుతోంది.. ఒడిషాలోని బరంపురం, విశాఖలోని ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన గంజాయి స్మగ్లర్లు ఈ రైలును ఉపయోగించుకొని అక్రమ రవాణా సాగిస్తున్నారు. హైదరాబాద్ తోపాటు ముంబయి వెళ్లేందుకు కోణార్క్, లోకమాన్య (ఎల్టీ) రైళ్లు అనువుగా ఉండటంతో స్మగ్లర్లు ఈ రైళ్లను ఎంచుకుంటున్నారు. ఈరైళ్లు నేరుగా ముంబయి వెళ్లేవి కనుకరైలు మారకుండానే వెళ్లేందుకు అనుకూలంగా ఉన్నాయి. ఈ రైలులో గంజాయి పట్టుబడిన సందర్భాల్లో కొన్నిసార్లు ఎవరు రవాణ చేస్తున్నారనే విషయం వెలుగు చూడటం లేదు. సూట్ కేసులు, తదితర పార్శిళ్లలో ఎవరికీ అనుమానం రాకుండా భోగీల్లో ప్రయాణికుల సీట్ల కింద ఉంచుతున్నారు.. వారు పక్క భోగీల్లో లేదా అదేభోగీలో మరో సీట్‌లో ప్రయాణిస్తూ గంజాయి పార్శిల్‌పై కన్నేసి ఉంచుతున్నారు.. పోలీసుల దాడుల్లో పట్టుబడితే అక్కడి నుంచి జారుకుంటున్నారు. కొందరు పేద, మధ్య తరగతి వర్గాల వారిని కూలీకి నియమించుకొని తాము చెప్పిన చోట పార్శిల్‌ను అందజేయాల్సిందిగా ఆదేశిస్తున్నారు. అంతే తప్ప అసలు స్మగ్లర్లు చిక్కటం లేదు. డ్రగ్స్ మాఫియా నేపథ్యంలో మాదక ద్రవ్యాలను మత్తుపదార్థాలను నిరోధించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం గంజాయిపై కూడా దృష్టిసారించింది. ఈనేపథ్యంలో రైల్వేశాఖ ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు ఖమ్మం రైల్వే పోలీసులు ఈరైలులో మూడు దఫాలుగా గంజాయిని స్వాధీనం చేసుకోగా తాజాగా ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం మధిరలో పట్టుకున్నారు. గతనెల 31న 15కిలోలు, ఈనెల3న 27 కిలోలు, 17న అత్యధికంగా 43కిలోల గంజాయి కోణార్క్ రైలులో దొరికింది.



మధిరలో ఎక్సైజ్ పోలీసుల అదుపులో నిందితులు

మధిరలో 30కిలోల పట్టివేత

- ఇద్దరు ఒడిషా యువకుల అరెస్టు

మధిర: కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో రూ. మూడులక్షల విలువైన 30కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఒడిషా రాష్ట్రం గంజామ్‌జిల్లా సుకుల గ్రామానికి చెందిన ధనుబెహర్, కుహాన్‌బెహర్ అనే ఇద్దరు యువకులు ఈ గంజాయిని ముంబాయికి అక్రమంగా తరలిస్తున్నారు. నిత్యం కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం రావడంతో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. వీరు అనుమానాస్పదంగా కన్పించారు.వారి వద్ద ఉన్న విద్యార్థులు వాడే బ్యాగులు పరిశీలించగా అందులో 30కిలోల గంజాయి లభ్యమైంది. వీరిపై ఎండీపీఎస్ 1985 యాక్టు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎక్సైజ్ సీఐ కె.నాగేశ్వరరావు తెలిపారు. ఈదాడుల్లో ఎస్ఐ సౌమ్య, సిబ్బంది నాగరాజు, నరసింహా, నజీమా పాల్గొన్నారు.

పురుగులమందు స్ప్రే చేసిన కూలీ మృతి

బూర్గంపాడు: పురుగులమందు స్ప్రే చేస్తూ అస్వస్థతకు గురైన కూలీల్లో ఒకరు మృతి చెందారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబూర్గంపాడు మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీ ఉడ్‌యార్డు కాలనీలో శుక్రవారం ఈ సంఘటన జరిగింది.కోరెం తిరుపతయ్య(25) లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ రైతు పత్తి పంటకు పురుగుల మందు పిచికారి చేసేందుకు వెళుతు న్నాడు. గురువారం మందు పిచికారీ చేసిన అనంతరం ఇంటికి వచ్చి వాంతులు చేసుకున్నాడు. భార్య నాగమణి పుట్టింటికి వెళ్లటంతో ఈవిషయం ఎవరికీ చెప్పలేదు. అనంతరం భార్య వద్దకు వెళ్లాడు. గురువారం అధికంగా వాంతులు, విరోచనాలు కావడంతో అక్కడి నుంచి చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకొచ్చారు.వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పటంతో మెరుగైన చికిత్స కోసం గురువారం రాత్రి కొత్తగూడెం తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఎనిమిది సంవత్సరాల పాప ఉంది. మృతుడి కుటుంబాన్ని పలువురు పరామర్శించి సానుభూతిని తెలిపారు.



తిరుపతయ్య మృతదేహం

తొమ్మిదిమంది మందుబాబులపై కేసు

కొత్తగూడెంక్రైం: కొత్తగూడెంలో అర్ధ రాత్రులు మద్యం సేవించి వాహనాలు నడిపిన తొమ్మిది మందిపై కేసులు నమో దు చేసినట్లు ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఎస్పీ అంబర్ కిషోర్ ఝా, డీఎస్పీ సురేందర్‌రావు ఆదేశాల మేరకు గురువారం రాత్రి సూపర్ బజారు సెంటరు లో బ్రీత్‌ఎనలైజర్‌తో తనిఖీ నిర్వహించారు. 9మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వీరిపై కేసు నమెదు చేసినట్లు వివరించారు. తనిఖీల్లో ట్రాఫిక్ హెడ్‌కానిస్టేబుల్ పాల్గొన్నారు.



డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ

దబ్బనూతల గిరిజనుడు.. ఆదిలాబాద్‌లో అదృశ్యం

దుమ్ముగూడెం: మండలంలోని దబ్బనూతలకు చెందిన గిరిజనుడు తామ జోగారావు బుధవారం తప్పిపోయాడు. ఈనెల 16న క్రైస్తవ మహాసభలకు ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లికు భార్య, పిల్లలతో వెళ్లాడు. అక్కడ కనిపించకుండా పోయాడు. సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. దబ్బనూతల నుంచి ఆరుత్రితో వెళ్లగా, అందరూ తిరిగివచ్చారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు భార్య జయలక్ష్మి తెలిపారు.

సారా కేసులో ఆరుగురి అరెస్టు

భద్రాచలంటౌన్: సారా అమ్ముతున్న ఘటనలో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని ఆదర్శనగర్, అశోకనగర్, రెవెన్యూ కాలనీ, జగదీష్ కాలనీ, చప్టా దిగువ, శిల్పినగర్ కొర్రాజులగుట్ట, రాజుపేట, ఎఎంసీ కాలనీల్లో సారా అమ్ముతున్నారు. వీరిని భద్రాచలం ఎక్సైజు శాఖ అధికారులు అరెస్టు చేశారు. వీరినుంచి 26లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ ఎక్సైజు దాడుల్లో ఎక్సైజు సీఐ ఎల్. జయశ్రీ, ఎస్సై పి.శైలజ, హెడ్ కాని స్టేబుల్ టి.వీరబాబు, ఎడ్డీ ఆలీం, పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గృహోపకరణలు దగ్ధం

- మరో నాలుగు టీవీలు
- కోయరంగాపురంలో ఘటన

అశ్వారావు పేట రూరల్: ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో పిడుగుపడటంతో 60విద్యుత్తు మీటర్లు, నాలుగు టీవీలు, గృహోపకరణాలు ధ్వంసమయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. పలు గ్రామాల్లో ఉరుములతో వర్షం పడగా కోయరంగాపురం గిరిజన గ్రామంలో శుక్రవారం ఉదయం పిడుగు పడింది. గ్రామానికి దగ్గర్లోని విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో పిడుగు పడగా గ్రామంలో దాదాపు అరవై వరకు విద్యుత్తు మీటర్లు కాలిపోయాయి. మరో నాలుగు టీవీలు, గృహోపకరణాలు దెబ్బతిన్నాయి. రూ. లక్షల్లోనే నష్టం వాటిల్లింది. గ్రామంలోని పాఠశాలలో గల విద్యుత్తు మీటరు కాలిపోవటంతో మంటలు చెలరేగాయి. గ్రామంలోని ఓ పాఠశాలలో మీటరు కార్యాలయంలో కాకుండా వేరే గదిలో ఉండటంతో మంటలు చెలరేగి విద్యార్థులు ఆడుకునే వస్తువులు పూర్తిగా దహనం అయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న అనంతారం కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్‌లాల్, ఎస్‌సీఆర్పీ కంగాల వీరభద్రం పాఠశాలకు వెళ్లి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.



పాఠశాలలో కాలిపోయిన విద్యుత్ మీటరు

వర్షానికి కూలిన ఇల్లు

- ఒకరికి గాయాలు

అశ్వారావుపేటరూరల్: వర్షాల కారణంగా మండల పరిధిలోని నారంవారిగూడెంలో తెల్లమేకల రమణ ఇల్లు కూలింది. మండలంలో గురువారం రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా జల్లులు పడుతున్నాయి. ఈ తరుణంలో గ్రామానికి చెందిన రమణ ఇల్లు వర్షపు జల్లులకు తడిచి సాయంత్రం కూలిపోయింది. ప్రమాద సమయంలో రమణ అత్త రాములమ్మకు స్వల్పగాయాలయ్యాయి. రమణ కూలి పనులకు వెళ్లారు. ప్రమాదంలో సుమారుగా రూ.50వేల వరకు నష్టం వాటిల్లినట్టు బాధితురాలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ముత్యాలంపాడు,(ములకలపల్లి): పంచాయతీ అధికారులు జారీ చేసిన కూపన్లపై పరిధికి మించి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఐ ఎల్. రవీందర్ ముత్యాలంపాడు వెళ్తుండగా అక్కడ వాగు నుంచి రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నాయి. డ్రైవర్లు పద్దం రాజు, వెలకం నాగరాజును ఎస్ఐ ప్రశ్నించగా పంచాయతీ అధికారులు జారీ చేసిన కూపన్లు చూపారు. ఒకే కూపన్‌పై రోజంతా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నందుకు ఇద్దరు డ్రైవర్లపై కేసు నమోదు చేశారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రవీందర్ హెచ్చరించారు.

మెడికల్ లీవు ముసుగులో లావాదేవీలు

దుమ్ముగూడెం: స్వాతంత్ర్య దినోత్సంలో జాతీయజెండా ఆవిష్కరించని ఘటనలో ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. అంతేకాక జాతీయతకు భంగంకలిగించే చర్యలకు పాల్పడినా కొందరు అసమర్ధ అధికారులు దేశవ్యతిరేకికి వత్తాసు పలుకుతున్నారు.మండలంలోని కొమ్మనాపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 15న స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించ లేదనే విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తీసుకొచ్చింది. ముందస్తు సమాచారం లేకుండా హెచ్ఎం పాఠశాలకు గైర్హాజరవడంతో జెండావిష్కరణ జరగలేదు. ఎంఈఓ సున్నం సమ్మయ్య జరిపిన విచారణలో జెండావిష్కరణ జరపలేదని తేలింది. చర్యలు తీసుకోవాలని ఈనెల 16న డీఈఓ కార్యాలయంలో నివేదిక ఇచ్చారు.

జాతీయజెండాకు అవమానం జరిగినా చర్యలు తీసుకోని అధికారులు

కొమ్మనాపల్లి పాఠశాల సంఘటనను నీరుగార్చే యత్నం?

బెడిసికొట్టిన ప్రయత్నాలు!

ఈ సంఘటన నుంచి బైట పడేందుకు సంబందితహెచ్ఎం తీవ్రప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.ఈనెల 12నుంచి మెడికల్ లీవులో ఉన్నట్లు గుర్తించాల్సిందిగా కోరుతూ ఎంఈఓ సమ్మయ్యకు ఓ ప్రతిపాదన తెచ్చారు.. పన్నెండు నుంచి శెలవును అంగీకరిస్తే, జెండావిష్కరణ చేయించాల్సిన బాధ్యత ఎంఈఓపై ఖచ్చితంగా ఉంటుంది. దీంతో వివాదాస్పదంగా మారిన ఈ సంఘటనలో తల దూర్చకూడదని భావించిన ఎంఈఓ తప్పుడు ప్రతిపాదనను అంగీకరించలేదు. చేసేది లేక ఈనెల 16 నుంచి 22 తేదీ వరకు మెడికల్ లీవుకు దరఖాస్తు చేశారు. ఈనెల 11న పాఠశాల చివరి పనిదినం కావడం, తనతో సహా పాఠశాల కాంప్లెక్సుకు ఎటువంటి సమాచారం లేకుండా పదహారో తేదీ వరకు గైర్హాజరవడం వంటి వివరాలను ఎంఈఓ నివేదికలో పొందుపర్చారు.

ముందుకు కదలని ఫైల్?

జాతి గౌరవంతోపాటు రాజ్యాంగ నిబంధనలను నిర్లక్ష్యం చేసిన ఈ సంఘటనపై చర్యలకు డీఈవో కార్యాలయం అలసత్వం ప్రదర్శిస్తుందనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ దిశగా స్వాతంత్ర్య దినోత్సవ తేదీకు ముందు నుంచే వైద్యపర శెలవులో ఉన్నట్లు గుర్తించాల్సిందిగా డీఈఓ కార్యాలయం వద్ద జోరుగా పైరవీలు సాగుతున్నట్లు సమాచారం. 16 వరకు నివేదికలు డీఈఓ కార్యాలయానికి చేరినట్లు తెలిసింది. కాగా డీఈవో మాత్రం నివేదిక అందిన వెంటనే చర్యలుంటాయని, దీనిపై ఎటువంటి ఒత్తిళ్లు పని చేయవని చెబుతుండటం అనుమానాలకు తావిస్తోంది.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	05


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	19
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

హైవే పనులను త్వరితగతిన చేపట్టండి

● ఖమ్మం - సూర్యాపేట, ఖమ్మం - అశ్వారావుపేట రహదారులపై తుమ్మల సమీక్ష
● నేషనల్ హైవే అథారిటీ అధికారులతో హైదరాబాద్‌లో భేటీ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

ఖమ్మం - సూర్యాపేట, ఖమ్మం - అశ్వారావుపేట మధ్య చేపట్టే జాతీయ రహదారుల పనులను త్వరితగతిన చేపట్టాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులతో శుక్రవారం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఈ జాతీయ రహదారి నిర్మాణం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడు తుందని, ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందన్నారు. ప్రాధాన్యం కలిగిన ఈ రహదారి పనులను సత్వరం పూర్తిచేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ రహదారి వెంట పట్టణాలకు అవసరమైనచోట బైపాస్‌లు నిర్మించాలని, తద్వారా ప్రజలకు ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. హైవే అథారిటీ నిబంధనల ప్రకారం భూసేకరణ రహదారి నిర్మాణం ఖర్చుల విషయంలో కొన్ని నిబంధనలున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. అవసరమైతే తాను కేంద్ర మంత్రితో మాట్లాడి నిధుల కేటాయింపు ఎక్కువ జరిగేలా చర్యలు తీసుకుంటానని తుమ్మల అధికారులతో పేర్కొన్నారు.



నేషనల్ హైవే అథారిటీ అధికారులతో హైదరాబాద్‌లో సమీక్షిస్తున్న తుమ్మల

సంక్షేమానికే మద్యం ఆదాయం

80పోస్టుల భర్తీకి చర్యలు ● రాష్ట్రంలో కొత్తగా ఐదు ఐఎంఎల్ డిపోల నిర్మాణం: రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

వైరా: రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికే ఖర్చుచేస్తున్నామని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ జి.దేవీప్రసాద్ తెలిపారు. ఖమ్మంజిల్లా వైరాలోని ఐఎంఎల్ డిపోను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్యం విషయంలో ప్రతి ఒక్కరికి చిన్నచూపు ఉందని అయితే మద్యం విక్రయాల ద్వారా వచ్చే ప్రతిపైసాను సంక్షేమం, అభివృద్ధి కోసం ఖర్చుచేస్తున్నామని వివరించారు. సన్నబియ్యం, డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం తదితర సంక్షేమ కార్యక్రమాలు వాటిలో భాగమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త ఐదు ఐఎంఎల్ డిపోలు నిర్మిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే సిద్ధిపేటలో ఐఎంఎల్ డిపోను నిర్మించి ప్రారంభించామని పేర్కొన్నారు. కొత్తగూడెంలో ఐఎంఎల్ డిపో నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ పూర్తయిందన్నారు. సూర్యాపేట, నాగర్‌కర్నూల్, హైదరాబాద్‌లో కొత్తగా ఐఎంఎల్ డిపోలు నిర్మిస్తామని వివరించారు. బేవరేజెస్ కార్పొరేషన్‌లో ఖాళీగా ఉన్న 80 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆమేరకు ఈభర్తీకి సంబంధించి వివరాలను పంపించామన్నారు. తెలంగాణ, ఏపీలో ఉద్యోగాల పంపిణీ పరిష్కారం కాలేదని దాంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఈ విషయంలో కేంద్రం చోద్యం చూస్తుందని కమలనాథ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు ఉద్యోగుల పంపిణీ ప్రక్రియ సాగటం లేదన్నారు. ఇది తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా లేదని దుయ్యబట్టారు. సమైక్య రాష్ట్రంలో మద్యం వలన ఆదాయం ఉన్నప్పటికీ ఐఎంఎల్ డిపోలకు అవసరమైన గోదాములు నిర్మించలేదని విమర్శించారు. ఇప్పుడు రాష్ట్రంలోని 18ఐఎంఎల్ డిపోల్లో అవసరమైన గోదాములు, కనీస సౌకర్యాలు కల్పిస్తూ నిర్మాణాలు చేస్తున్నామని వివరించారు. 30ఏళ్లగా బేవరేజెస్ కార్పొరేషన్‌లో పదోన్నతులు లేవని ఇప్పుడు అర్హులైన వారికి ఉద్యోగోన్నతులు కల్పిస్తామని పేర్కొన్నారు. హమాలీల కోసం సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి వారికి సంక్షేమ కార్యక్రమాలు, బీమా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మానవీయకోణంలో ఉద్యోగుల జీతభత్యాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డిపోలో రూ.2.56కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎస్టిమేట్ ప్రకారమే పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వైరా ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దేవీప్రసాద్

జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం

హెవీవాటర్ బోర్డు చైర్మన్ ఏఎన్ వర్మ

అశ్వాపురం: జీవకోటి మనుగకు మొక్కలే ప్రధాన ఆధారమని హెవీ వాటర్‌బోర్డు(ముంబాయి) చైర్మన్ ఏఎన్ వర్మ అన్నారు. శుక్రవారం మణుగూరు హెవీవాటర్‌ప్లాంటు సందర్శనకు వచ్చిన ఆయన గౌతమీనగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే సరియైన మార్గమన్నారు. పరిశ్రమలలో నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించడానికి ఆయా ప్రదేశాల్లో గ్రీన్‌బెల్టును విధించుకోవాలన్నారు. హెవీవాటర్ ప్లాంట్లో చేపడుతున్న స్వచ్ఛ భారత్ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. అనంతరం హెవీవాటర్‌ప్లాంటును సందర్శించారు. శర్మ ఆగస్టు చివరి వారంలో పదవీ విరమణ చేయడనుండటంతో ప్లాంటులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్లాంటు అధికారులు, ఉద్యోగులు ఆయనకు సన్మానించారు. కార్యక్రమంలో హెవీవాటర్‌బబోర్డు(ఆపరేషన్స్) డైరెక్టరు శేషసాయి, మణుగూరు ప్లాంటు జీఎం జితేంద్ర శ్రీవాస్తవ, డీజీఎంలు అరుణ్‌బోస్, ఏడీఎంవో డీకే బోస్, సీఏవో అంజనీకుమార్ పలు ఉద్యోగ సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న బోర్డు చైర్మన్

జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..................
2. SGNI ▸..................
3. FTLI ▸..................
4. CPYO ▸..................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..................
2. వేశంమాస ▸..................
3. కాగారారం ▸..................
4. వాదేయంల ▸..................

చెప్పగలరా?

ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చిట్టీల్స్

చుక్కలు కలపండి





World Photography Day

స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫోరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

- 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యూజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.
- మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్

1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్


టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!

రంగులు వేయండి



క్రాస్ వర్డ్

music sound voice sports
editing reports weather announce





జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం



హాజరైన భక్తులు

పుష్పార్చన

లక్ష్మీ తాయారు అమ్మవారికి ఘనంగా పూజలు

భద్రాచలం: భద్రాచలంలోని సీతారామచంద్రస్వామి కొలువుదీరిన చోట లక్ష్మీతాయారు అమ్మవారికి భక్తి ప్రపత్తులతో పుష్పార్చన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులను, మహాలక్ష్మి అమ్మవారి ఉత్సవ మూర్తులను మేళతాళాలతో నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అష్టోత్తర శతనామార్చన, సహస్రనామార్చన నిర్వహించారు. ఈ సమయంలో ప్రత్యేకంగా తెప్పించిన 50కేజీల పుష్పాలతో ఈపూజా కార్యక్రమాన్ని ఆద్యంతం ఎంతో భక్తి భావనతో నిర్వహించారు. మల్లెలు, గులాబీలు, విరజాజులు, చామంతులు తదితర పూలతో ప్రత్యేక హారతులు అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంకు భారీగా మహిళలు తరలివచ్చి తిలకించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో కె. ప్రభాకర శ్రీనివాస్ దంపతులు, దేవస్థానం ప్రధాన అర్చకులు పొడిచేటి జగన్నాధాచార్యులు, పొడిచేటి సీతారామానుజాచార్యులుపాల్గొన్నారు.



పూజకు తెచ్చిన వివిధ రకాల పూలు



పూలు తీసుకొస్తున్న ఈవో

ఈ పాస్ గండం!

- రిజిస్ట్రేషన్ విషయంలో కళాశాలల తాత్సారం
- 30తో ముగియనున్న గడువు

మణుగూరు: కళాశాలల తాత్సారం మూలంగా వేలాది మంది విద్యార్థులు ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను కోల్పోవాల్సిన దుస్థితి కనిపిస్తోంది. కళాశాలలు నిబంధనల మేరకు ప్రతీ ఏడాది ఈ పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. అలా చేయించుకోని పక్షంలో ఆ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు పొందే అవకాశం ఉండదు. దీంతో వేలాది మంది విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 157 కళాశాలలున్నాయి.. వాటిలో ఈ పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన కళాశాలలు 127 ఉన్నాయి. ఇవన్నీ పాత కళాశాలలే. ప్రతీ ఏడాది యూనివర్సిటీల నిబంధనల మేరకు కళాశాలల్లో అన్ని వసతులు సౌకర్యాలు చూపించి.. వాటి ఆమోదం మేరకు ఈ పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ ఏడాది ఇప్పటి వరకు కేవలం 70 కళాశాలలు మాత్రమే ఈ పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు సంక్షేమ శాక అధికారుల గణాంకాల ప్రకారం తెలుస్తోంది. జిల్లాలో సుమారు 57 కళాశాలలు ఇంకా ఈ పాస్ వెబ్ సైట్‌లో రిజిస్టర్ చేయించుకోలేదు. గతేదాది సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం జిల్లా కళాశాలల్లో చదివిన విద్యార్థులు 5,878 మంది ఉన్నారు. ఇప్పటికీ సుమారు 40 శాతం కళాశాలలు ఈ పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు. గడువు ముగిసే లోపు వీటికి రిజిస్టర్ చేయించుకునే అవకాశం దక్కక పోతే జిల్లాలోని వేలాది మంది కళాశాలల విద్యర్థులు ఫీజు రీఎంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

కఠినతరమైన నిబంధనలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నిబంధనలు ప్రభుత్వం కఠినతరం చేస్తోంది. అన్ని క్యాటగిరీల కళాశాలల్లో మౌళిక వసతులు, స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించి పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కళాశాలలు ఈ పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేయించుకోవాలంటే యూనివర్సిటీలు-బోర్డు నుంచి అనుమతి పత్రాన్ని తీసుకోవాల్సి ఉంది. అనుమతి పొందిన కళాశాలలకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తింపుకు సంబంధించి ఈ పాస్ వెబ్‌సైట్‌లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం విధించిన నిబంధనలు కళాశాల యాజమాన్యాల్లో దడ పుట్టిస్తున్నాయి. ఈ మేరకు అనేక కళాశాలల్లో లొసుగులున్నాయి. ప్రధానంగా బోధనా సిబ్బంది, వసతుల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇటువంటి లొసుగులు ఉన్న తాధిరాకుల తనిఖీల్లో అనేక సార్లు బయటపడ్డట్టు సమాచారం. దీంతో ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది. నిబంధనలు పాటించని కళాశాలలకు రెన్యువల్‌ను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే కళాశాలలు అనుమతి పత్రాన్ని పొందాలి. సరైన వసతులు లేని క్రమంలో ఆయా కళాశాలలకు అనుమతులు లభించడం లేదని తెసుస్తోంది. నిబంధనల ప్రకారం సరైన వసతన లేని కళాశాలలకు సంబంధించిన ఫైళ్లను అధికారులు పక్కనబెట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. అటువంటి కళాశాలలకు ఈ పాస్ వెబ్‌సైట్‌లో నమోదయ్యే అవకాశం లేదు. విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలకు రిజిస్టర్ చేసుకోవాలంటే ఆ కళాశాలల వివరాలు వెబ్‌సైట్‌లో ఉండాలి. ఈ పాస్ వెబ్‌సైట్‌లో నమోదవని కళాశాల వివరాలు వెబ్‌సైట్‌లో కనిపించవు. రిజిస్టర్ కాని కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండదు. ఇప్పటికైనా ఈ పాస్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ కాని కళాశాలలు ఈ నెల 30వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకుని.. విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూడాల్సిన అవసరం ఉంది.

హై‘టెన్షన్’

మృత్యుపాశాలుగా కరెంటుతీగలు

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

విద్యుత్ లేనిదే ఏ పనీ పూర్తి కాని పరిస్థితి. ఇళ్లు, ఫ్యాక్టరీలు, పొలాలు.. ఇలా ప్రతీ రంగంలోనూ కరెంట్ వినియోగం విపరీతంగా పెరిగింది. అయితే ఈ విద్యుత్ వల్ల ఎంత ఉపయోగం ఉందో... నష్టం కూడా అంతే స్థాయిలో ఉంది. ఇళ్లల్లో వెలుగులు అందించే ఆ కరెంటు.. కొన్ని ఇళ్లలో విషాదాన్ని మిగులుస్తోంది. ఇళ్లు పొలాల దగ్గర విద్యుత్ తీగలు మృత్యుపాశాలుగా మారుతున్నాయి. ఓ వైపు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, మరోవైపు ప్రజల అవగాహన లోపం పలు ప్రమాదాలకు కారణమవుతోంది. జనవాసాలకు దూరంగా ఉండాల్సిన హైటెన్షన్ వైర్లు ప్రజలను ‘టెన్షన్’కు గురిచేస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు కనీస జాగ్రత్తలు పాటించకపోవడం కారణంగానే కరెంటు తీగలు కాటేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

నగరాల్లో ఇళ్లకు దగ్గరలో...

విద్యుత్ లైన్ల ఏర్పాటులో ఎన్నో జాగ్రత్తలు పాటించాలి. నగరాలు, పట్టణాల్లో అయితే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యుత్ లైన్లు వేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న అధికారులు ఇవేమి పట్టించుకోకుండా ఇష్టారీతిన స్తంభాలను పాతించి.. లైన్లు వేయించారన్న విమర్శలున్నాయి. ఖమ్మం నగరంతోపాటుగా ఇతర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఇరుకు వీధుల్లో ఇళ్లకు తగిలేలా విద్యుత్ లైన్లు ఉన్నాయి. జనవాసాలకు దగ్గరగా విద్యుత్ లైన్లు ఉంటే.. వాటికి ప్లాస్టిక్ పైపులను తొడగాలి. అవసరమైతే ఇండ్ల మీద నుంచి వెళ్తున్న లైన్లకు జపాన్ టెక్నాలజీతో రూపొందించిన కరెంటు తీగను ఉపయోగించాలి. కానీ అవేమీ పట్టించుకో వడం లేదని స్పష్టమవుతోంది.

పొలాల్లో విద్యుత్ లైన్లు..

వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసే లైన్లు కూడా ఇష్టారీతిన ఉన్నాయి. వాటిని ఏర్పాటు చేసే సమయంలో ఇష్టారీతిన వ్యవహరించడంతో స్తంభాలు, తీగలు కొద్దిపాటి గాలులు, వర్షాలకు ఒరిగిపోతున్నాయి. వ్యవసాయ మోటార్ల వద్ద ఏర్పాటు చేసే లైన్లలో నిబంధలను పాటించకపోవడంతో పొలాలకు నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రైతులు మృత్యువాత పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అస్తవ్యస్తంగా మారిన విద్యుత్ లైన్లు తరచుగా ప్రజల ప్రాణాలను బలిగొంటున్నా ట్రాన్స్‌కో అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు లేకపోవు. ఎప్పటికప్పుడు విద్యుత్‌లైన్ల దెబ్బతిన్న చోట తిరిగి వాటిని పనురుద్ధరించకుండా పాత లైన్లనే కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కోటిన్నర వరకు పరిహారం...

2015 నుంచి ఇప్పటి వరకు విద్యుత్ షాక్‌తో చనిపోయిన మనుషులు, పశువులకు సంబంధించి రూ.కోటిన్నర వరకు పరిహారం చెల్లించారు. 2015-16లో సంవత్సరంలో 15 మంది విద్యుత్‌షాక్‌తో చనిపోగా వారిలో 12మందికి సంబంధించి పరిహార ప్రతిపాదనలు పంపారు. వారిలో ఇప్పటివరకు కేవలం ఆరుగురికి మాత్రమే రూ.16లక్షల పరిహారం చెల్లించారు. ఆ ఏడాది మొత్తం ప్రమాదాల్లో గాయపడిన వారు ఒక్కరే ఉన్నారు. ఆ ఏడాది మొత్తం 199 పశువులు చనిపోగా వాటిల్లో 163 పశువులకు సంబంధించి ప్రతిపాదనలు పంపారు. అందులో ఇప్పటివరకు 145 పశువులకు రూ.30 లక్షల 36వేలు పరిహారం చెల్లించారు. 2016-17 సంవత్సరంలో 38మంది విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా ఇప్పటివరకు 18మందికి సంబంధించి ప్రతిపాదనలు పంపారు. కాగా వారిలో 14మందికిగాను రూ.56లక్షల పరిహారం చెల్లించారు. కాగా 2016-17కు సంబంధించి ఇద్దరు మాత్రమే విద్యుత్‌షాక్‌తో గాయపడ్డారు. ఈ ఏడాదిలో మొత్తం 192 పశువులు చనిపోగా 182 పశువులకు సంబంధించి ప్రతిపాదనలు పంపారు. అందులో 144 పశువులకుగాను రూ.55లక్షల62వేల పరిహారం చెల్లించారు. 2017- 18కు సంబంధించి ఇప్పటివరకు 78 పశువులు మృత్యువాత పడ్డాయి. వాటిల్లో 41 పశువులకు ప్రతిపాదనలు పంపగా ఇప్పటి వరకు 8పశువులకుగాను రూ.3లక్షల 20వేలు పరిహారం చెల్లించారు. కాగా ఈ ఏడాది ఇప్ప టివరకు 12 మంది మృత్యువాత పడ్డారు.

ఒకేరోజు నలుగురు మృత్యువాత...

గత నెల 18న ఒకేరోజు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో నలుగురు విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన కలవరం రేపింది. ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలోని ఎర్రబంజర గ్రామంలో ఓ వ్యక్తి గేదెలను పొలంలో మేపేందుకు ఉదయాన్నే వెళ్తుండగా పొలంలో తెగిపడి ఉన్న త్రీఫేజ్ వైరు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. ఖమ్మం నగరంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్న ఓ మహిళ.. తామకు అద్దెకు ఉంటున్న ఇంటిపై దుస్తులు ఆరేస్తున్న సమయంలో అక్కడ ఉన్న విద్యుత్ వైరు తగిలి మృతిచెందింది. భద్రాద్రి కొత్తగూడెం జిలాలో బూర్గంపాడు మండలంలోని సారపాక, అంజనాపురం గ్రామాల్లో రెండుసంవత్సరాల బాలుడు, ఓ మహిళ మృతి చెందారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పామాయిల్ సాగును విస్తరిస్తాం

- రాష్ట్రంలో మరో 40వేల ఎకరాల్లో సేద్యానికి ప్రణాళికలు
- ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య



అధికారులతో మాట్లాడుతున్న ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య

అశ్వారావుపేట/ దమ్మపేట : తెలంగాణలో ప్రస్తుతం 30వేల ఎకరాల్లో పామాయిల్ సాగవుతోందని, వచ్చే నాలుగేళ్లల్లో మరో 40 వేల ఎకరాలకు విస్తరింపచేస్తున్నట్టు ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య వెల్లడించారు. శుక్రవారం ఆయన దమ్మపేట మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని, మందలపల్లిలోని రేమళ్ల సూరన్న, అశ్వారావుపేట మండలం, అచుతాపురంలోని కాసాని వెంకటేశ్వరరావు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. దమ్మపేట మండలంలోని అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి రూ.100కోట్లు వెచ్చించినట్టు తెలిపారు. ప్రస్తుతం అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీలలో పదివేల టన్నుల గెలలు క్రషింగ్ అవుతున్నాయని, ఈ ఫ్యాక్టరీలో క్రషింగ్ సామర్థ్యం 15వేల టన్నులని తెలిపారు. దీనిని భవిష్యత్‌లో మరో 30వేల టన్నులకు విస్తరించే అవకాశం ఉందన్నారు. పామాయిల్ రైతులను ఆదుకునేందుకు టన్నుకు రూ.9500లు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపినట్టు ఆయన తెలిపారు. ఆయిల్ రికవరీ శాతం 18.03 శాతం వస్తోందని, గింజల ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా రైతులకు చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ ప్లాంట్స్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, అధికారులు రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అశ్వారావుపేట మేనేజర్ హరినాదబాబు, పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర కార్యదర్శి ఆలపాటి రామచంద్రరావు, జిల్లా నాయకులు శీమకుర్తి వెంకటేశ్వరరావు, దారా తాతారావు, పైడి వెంకటేశ్వరరావు, ఆత్మచైర్మన్ కేవీ సత్యనారాయణ, ఏఎమ్‌సీ వైస్‌చైర్మన్ కొయ్యల అచుతరావు పాల్గొన్నారు.

సీఎండీ ఆఫీస్, హైదరాబాద్ 040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం 08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ 08744-243021
హలో..సింగరేణి
డైరెక్టర్ ఆపరేషన్స్ 08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్ 08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం 08744-245005
డైరెక్టర్ పీపీ 08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్ 08744-245967


జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ భారతి

మరమ్మతులకు నిధులివ్వండి

● జీఎంకు సర్పంచ్ వినతిపత్రం

మణుగూరు రూరల్: బండారుగూడెం పట్టణం టిడిపి సెంటర్ నుంచి పీవీ కాలనీ ప్రధాన రహదారి మరమ్మతులకు సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి ఏరియా సింగరేణి జీఎం నర్సింహారావును కోరారు. ఈ మేరకు జీఎం కార్యాలయంలో ఆయనను కలసి వినతి పత్రం అందజేశారు. మణుగూరు ప్రధాన రహదారిపై ఉన్న కోడిపుంజుల వాగు బ్రిడ్జి నిర్మాణపనులు జరుగుతుండడంతో భారీ వాహనాలతో పాటు చిన్న వాహనాల రాకపోకలతో రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని ఆయనకు వివరించారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా సీఎస్ఆర్ నిధుల నుంచి మరమ్మతులకు సరిపడ నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో నాజర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఎల్‌పీ పత్రాలను అందజేస్తున్న జీఎం

ఉద్యోగోన్నతి పత్రాల అందజేత

మణుగూరు: సర్వీస్ లింక్‌డ్ ఉద్యోగోన్నతి పత్రాలను ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్.నర్సింహారావు కార్మికులకు అందజేశారు. జీఎం కార్యాలయంలో శుక్రవారం ఈ పత్రాలను పంపిణీ చేశారు. అండర్ గ్రౌండ్ గనిలో ఏడేళ్ల పనిచేసేన కార్మికులకు, సర్ఫేస్‌లో ఎనిమిదేళ్ల పనిచేసిన కార్మికులకు ఈ ఏడాది జనవరిలోనే ఎస్ఎల్‌పీ కల్పించాల్సి ఉండగా యాజమాన్యం జాప్యం చేసింది. జేబీసీసీఐలో జరిగిన చర్చల్లో ఒప్పందం ప్రకారం ఏరియాలోని 300 మంది కార్మికులకు ఎస్ఎల్ ఉద్యోగోన్నతులు కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం కె నారాయణ, అధికార ప్రతినిధి రేవు సీతారాం, వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్ శ్రీనివాసరావు, నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు ఓసీలో కనీస వసతులు కరవు

● పట్టించుకోని యాజమాన్యం: ఏఐటీయూసీ

మణుగూరు: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓపెన్‌కాస్టు గని ప్రారంభమై ఎనిమిది నెలలు కావస్తున్నా.. అక్కడి కార్మికులకు కనీస వసతులు కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి వై రాంగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణుగూరు ఓసిలో కనీస వసతులైన రెస్ట్ షెల్టర్, డిస్ట్రిబూషన్ షెల్టర్, సూపర్‌వైజర్ రూం, సైట్ కార్యాలయం, నీటి వసతి, వెల్ఫేర్ సెక్షన్, సేఫ్టీ రూం, మరుగుదొడ్లు, లైటింగ్ వంటి కనీస సౌకర్యాలను నేటి వరకు ఏర్పాటు చేయక పోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పనులు చేసే కార్మికులకు వర్షం వస్తే తలదాచుకునే అవకాశం కూడా లేదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపు

● జీవో విడుదల చేసిన యాజమాన్యం
● కార్మికసంఘాల హర్షం


హర్షం వ్యక్తం చేస్తున్న కార్మికులు, నాయకులు

ఇల్లెందుటౌన్: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలను అమలు చేసేందుకు సింగరేణి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు సింగరేణి డైరెక్టర్‌పా నూతన సర్క్యులర్‌ను శుక్రవారం విడుదల చేశారు. పెరిగిన వేతనాలు 19 జనవరి 2017 నుంచి అమలు పరిచేందుకు యాజమాన్యం అంగీకరించింది. నూతన సర్క్యులర్ ప్రకారం అన్‌స్కిల్డ్ కార్మికులకు రూ. 359, సెమిస్కిల్డ్ కార్మికులకు రూ. 420, స్కిల్డ్ కార్మికులకు రూ. 506, హై స్కిల్డ్ కార్మికులకు రూ. 593 వేతనాలు అందుతాయి. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలని దశాబ్దాలుగా వివిధ సంఘాల చేసిన ఆందోళనలు పోరాటాల ఫలితంగా యాజమాన్యం ఎట్టకేలకు అమలు చేసేందుకు ముందుకు వచ్చింది. కాగా తమ యూనియన్‌తోపాటు జేఏసీ ఆధ్వర్యంలోకార్మికులు చేసిన పోరాటాల ఫలితంగానే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలులోకి వచ్చాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం. సాయిబాబు, పీ. మధు హర్షం వెలిబుచ్చారు. వేతనాల అమలు కోసం ఈ నెల 14న హైదరాబాద్‌లో సెంట్రల్ లేబర్ కార్యాలయం వద్ద సుమారు ఎనిమిది గంటలపాటు ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు గుర్తు చేశారు. సంఘాలకు అతీతంగా ఐక్యంగా పోరాడిన కాంట్రాక్ట్ కార్మికులకు సీఐటీయూ అభినందనలు తెలిపింది.

కార్మిక జేఏసీ హర్షం

మణుగూరు రూరల్: కాంట్రాక్టు కార్మికులందరికి జీవో ప్రకారం వేతనాలను పెంపునకు సింగరేణి యాజమాన్యం హామీ ఇవ్వడం పట్ల మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ నేతలు నాజర్‌పాషా, బండి రాజేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పీవీ కాలనీలో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల అడ్డా సమావేశంలో వారు మాట్లాడారు. దీంతో పాటు దీపావళి బోనస్, ఇతర సమస్యలపై చర్చించి పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో చంద్రమౌళి, మంగయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా రాష్ట్ర పరిశీలకుడి పీహెచ్‌సీ సందర్శన

● రికార్డుల పరిశీలన

టేకులపల్లి: ఎంఆర్(మీజిల్స్(తట్టు), రుబెల్లా) టీకాలను వేయించుకొన్న పిల్లల నమోదును శుక్రవారం ఎంఆర్ టీకా రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ శ్రీకృష్ణ సులానగర్ పీహెచ్‌సీని సందర్శించారు. ఎంఆర్ టీకా రికార్డులను పరిశీలించారు.ఈ పీహెచ్‌సీ పరిధిలో మొదటి రోజున 2,594మంది, రెండోరోజు శుక్రవారం 686మంది పిల్లలకు ఎంఆర్ టీకాలను వేశారు. తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాలలోపు పిల్లలందరికీ టీకా వేయాలన్నారు. సకాలంలో లక్ష్యాన్ని పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చిన్ని కృష్ణ, సులానగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనునాయక్, సీహెచ్‌వో ఆశాలత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.


పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ శ్రీకృష్ణ

మంచిర్యాలలో ఇప్టూ శిక్షణ తరగతులు

ఇల్లెందుటౌన్: ఇప్టూ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు 19, 20 తేదీల్లో మంచిర్యాలలో జరుగనున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, సీతామరాయ్య తెలిపారు. ఈ తరగతులకు జిల్లా నుంచి క్యాడర్‌ను భారీగా సమీకరిస్తున్నామన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో పలు అంశాలపై ప్రముఖులు మాట్లాడతారన్నారు.

పదో వేజ్‌బోర్డులో మెరుగైన అవకాశాలుండాలి

● కొత్తగూడెంలో పింఛన్‌దారుల ధర్నా
● ఇల్లెందులో సమావేశం

ఇల్లెందుటౌన్: సింగరేణి పెన్షన్‌దారులకు వేతన ఒప్పందంలో మెరుగైన ప్రయోజనం కల్పించాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లమోతువెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇల్లెందులో పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్‌మైన్స్ 10వ వేజ్‌బోర్డ్ ఒప్పందంలో పెన్షన్‌దారులకు మెరుగైన అవకాశాలు కల్పించాలన్నారు. జాతీయ కార్మిక సంఘాలు అందుకోసం కృషి చేయాలన్నారు. సింగరేణి పెన్షన్ సుమారు రూ. 10వేలు కల్పించాలన్నారు. ఉచిత వైద్యంతోపాటు ఇతర సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు రాజనర్సు, విశ్వనాథం, యాదగిరి, యోగానంద్, వెంకటమ్మ, రామచందర్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: సింగరేణి ప్రధానకార్యాలయం వద్ద సింగరేణి పెన్షనర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కనీస పెన్షన్ రూ. 10వేలు ఉండాలన్నారు. పెన్షనర్లకు మెడికల్ స్కీంను అమలు చేయాలని, డీఏతో అనుసంధానం చేయాలని, వన్ ర్యాంక్ వన్ పెన్షన్ విధానాన్ని అమలు పర్చాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కొత్తగూడెం బ్రాంచి కన్వీనర్ కట్టా నర్సింహారావు, మహ్మద్ అలీ, ఎం. కృష్ణమూర్తి, కొల్ల నాగేశ్వరరావు, బచ్చలకూర వెంకటేశ్వర్లు, వీరాలాల్ పాసీ, సత్యనారాయణ పాసీ, ఎండీ. కరీం, శివ ప్రసాద్, రాయల వెంకయ్య, కేవీ. రావు, రాజేశ్వరరావు, నయీం, మేరుగు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.


సింగరేణి హెడ్డాఫీస్ వద్ద ధర్నా చేస్తున్న పెన్షనర్లు


ఇల్లెందులో మాట్లాడుతున్న ప్రతినిధులు

మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తిచేయాలి

● విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి: జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

జూలూరుపాడు: గ్రామాల్లోని ప్రజలందరు మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత కోరారు. శుక్రవారం మండలంలోని కాకర్ల గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా నిర్మించే పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఆమె పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులకందిస్తున్న భోజన పదార్థాలను పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజన పదార్థాలను అందించాలని కార్మికులకు, ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో పర్యటించారు. వేగవంతంగా మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులను కోరారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 12వేలను అందిస్తోందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో 14వ ఆర్థిక సంఘం నిధులతో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, పంచాయతీ కార్యదర్శి యాకూబ్ అలీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


కాకర్లలో రికార్డులు పరిశీలిస్తున్న డీపీవో ఆశాలత

విద్యార్థులకు దుస్తుల అందజేత

అశ్వారావుపేట రూరల్: మండలంలోని రామన్నగూడెం గిరిజన పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. మొత్తం ముప్పై మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భూక్యా రాములు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులు తిరుపతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో బహిర్గతమైన వర్గపోరు

● రసాభాసగా ఎస్సీ సెల్ సమావేశం ● వేదికపైకి దూసుకొచ్చిన కార్యకర్తలు ● తీవ్ర వాగ్వాదం

అశ్వారావుపేట: కాంగ్రెస్ మండల కమిటీలో వర్గ విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. శుక్రవారం వినాయకపురం సమీపంలోని చిలకలగండి ముత్యాలమ్మ ఆలయం వద్ద జరిగిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ సమావేశంలో సమాచారం లేకుండా సమావేశాన్ని ఎలా నిర్వహించారంటూ కొందరు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా వేదికపైకి దూసుకొని రావడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఒకరిపై ఒకరు దూషించుకుంటూ గంటకుపైగా ఇరువర్గాలు ఆరోపణలు, ఫిర్యాదులు చేసుకున్నాయి.

శుక్రవారం చిలకలగండి ముత్యాలమ్మ ఆలయంవద్ద కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గిన్నెరపు ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశం ప్రారంభమైన కొద్ది సేపటిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొగళ్లపు చెన్నకేశవరావు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా పార్టీ కష్టకాలంలో కూడా పనిచేస్తూ వస్తున్నామని, తనకు కూడా సమాచారం ఇవ్వకుండా సభ నిర్వహించడమే కాకుండా, సభ అధ్యక్షునిగా పిలవకపోవడంపట్ల వేదికపైన ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. దీంతో మొగళ్లపు చెన్నకేశవరావు వర్గానికి చెందిన సీనియర్ నాయకులు జేస్త సత్యనారాయణ, రామరాజు తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు వేదికపైకి దూసుకొచ్చారు. మండల పార్టీ అధ్యక్షునికి, సీనియర్ నాయకులెవ్వరికి సమాచారం ఇవ్వకుండా ఎలా సమావేశం నిర్వహిస్తున్నారంటూ వేదికపైన ఉన్న పెద్దలను నిలదీశారు. వారితో వాగ్వాదానికి దిగారు. పార్టీ పటిష్టతకు కట్టుబడి ఉన్నామని, మధ్యలో ఎవరుపడితే వారు ప్రవేశించి పార్టీ ప్రతిష్ట తను దిగజార్చుతున్నారన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్



ఘర్షణ పడుతున్న దృశ్యం

సమస్యలుంటే చెప్పాలి

ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ సమావేశం నిర్వహించేందుకు అందరికి సమాచారమిచ్చామని, సభ ఏకపక్షంగా జరుగదని, అందరిని కలుపుకొని పోతున్నామని ఆయన తెలిపారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని, ఈ విధంగా బహిరంగ సమావేశాల్లో ఘర్షణకు దిగటం తగదని సూచించారు. అనంతరం ఇరువర్గాలను శాంతింపచేసి, సమావేశాన్ని కొనసాగించారు. సమావేశంలో కాంగ్రెస్ మహిళా రాష్ట్ర నాయకురాలు సున్నం నాగమణి, మండల అధ్యక్షుడు మొగళ్లపు చెన్నకేశవరావు, నాయకులు తుమ్మా రాంబాబు, జేస్త సత్యనారాయణ చౌదరి, శాఖా చక్రధరరావు, కొప్పుల శ్రీను, జుజ్జూరు దుర్గారావు, బొడ్డు భూషణం, బూసి పాండు, సంగ ప్రసాద్, నాగ మహేశ్వరరావు, పూనెం వెంకటస్వామి, వీర్నాల హరికృష్ణ, మైనార్టీ సెల్ నాయకులు బాజి, ఆది ప్రసాద్, మిండా దుర్గారావు, బండారు శ్రీను పాల్గొన్నారు.

ఐదు మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు వీరే

అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గిన్నెరపు నాగేంద్ర ప్రకటించారు. అశ్వారావుపేట కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా వేల్పుల నాగ మల్లేశ్వరరావు, దమ్మపేట అధ్యక్షుడిగా చీకటి వెంకయ్య, ములకలపల్లి అధ్యక్షుడిగా పిడియాల వెంకటేశ్వర్లు, అన్నపురెడ్డిపల్లి అధ్యక్షుడిగా ఇనపరాని జమలయ్య, చంద్రుగొండ అధ్యక్షుడిగా బుద్దాల పుల్లయ్యలను నియమిస్తూ వారికి నాగేంద్ర నియామకపు ఉత్తర్వులను అందజేశారు.

ఎడతెరిపి లేని వర్షం

● నియోజకవర్గ వ్యాప్తంగా పంటలకు ఊరట ● ఆనందంలో రైతులు

అశ్వారావుపేట: అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. గురువారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. వర్షంతో మెట్ట పంటలు ఊపిరిపోసుకోగా వరినాట్లు వేసే కార్యక్రమాన్ని రైతులు ముమ్మరంగా చేపట్టారు. చెరువులు నీటితో కళకళలాడుతుండటంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతుంది. అశ్వారావుపేట మండలంలో 16మిల్లీ మీటర్లు, అన్నపురెడ్డిపల్లి మండలంలో 11 మిల్లీ మీటర్లు, ములకలపల్లి మండలంలో 14.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. వర్షంతో గ్రామాల్లోని అంతర్గత రహదారులు బురదమయంగా మారాయి. ములకలపల్లి, ఎలకంవారిగుంపు వద్ద చప్టాపై నుంచి నీరుపారుతోంది.

మెట్టపంటలకు ఊరట

నియోజకవర్గవ్యాప్తంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలను రైతులు అధికంగా సాగుచేస్తున్నారు. కొద్దిరోజులుగా వర్షం లేకపోవటంతో పత్తి, మొక్కజొన్న పంటకు వర్షాభావం ఏర్పడింది. అశ్వారావుపేట మండలంలోని పెదవాగుప్రాజెక్టు, బండారుగుంపు సమీపంలోని ప్రాజెక్టు, ములకలపల్లి మండలంలోని మూకమామిడి ప్రాజెక్టు పూర్తిగా నిండాయి. ప్రస్తుతం పడుతున్న వర్షాలతో చెరువులు పూర్తిగా నిండుతున్నాయి. ఇలానే వర్షం కురిస్తే వేసిన పంటలు నీట మునిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



అశ్వారావుపేటలో కురుస్తున్న వర్షం



అన్నపురెడ్డిపల్లిలో..

'టీకా అనంతరం అధికారుల పర్యవేక్షణ'

అశ్వారావుపేట రూరల్: మిజిల్స్ రూబెల్లా టీకా వేసిన తరువాత కనీసం రెండు, మూడు గంటల పాటు విద్యార్థులను తమ పర్యవేక్షణలోనే ఉంచాలని వైద్యులు ప్రసాద్, హరీశ్ సూచించారు. మండలంలోని గుమ్మడివల్లి, వినాయకపురం పీహెచ్‌సీల పరిధిలోని కావడిగుండ్ల, అనంతారం, గుమ్మడివల్లి, అశ్వారావుపేటలోని పలు ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు శుక్రవారం మిజిల్స్ రూబెల్లా టీకాలను వేశారు. రెండు పీహెచ్‌సీల పరిధిలో 2100మందికి వైద్యుల పర్యవేక్షణలో టీకాలు వేశారు. కార్యక్రమంలో హెచ్ఎస్ శ్రీను, రమణారావు, హెచ్ఈవో రాజు, హెల్త్‌అసిస్టెంట్లు ప్రసాద్, బాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు. నారాయణపురంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ తోడెం నాగేశ్వరరావు, ఎంపీటీసీ చిన్నంశెట్టి పల్లవి, దిశా కమిటీ సభ్యులు జుక్కుల రాంబాబు, టీఆర్ఎస్ నాయకులు నిర్మల పుల్లారావు, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటలో టీకా వేస్తున్న దృశ్యం

'సామూహిక సెలవు' పోస్టర్ ఆవిష్కరణ

అశ్వారావుపేట రూరల్: ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన సీపీఎస్ (కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం) విధానాన్ని రద్దుచేసి, పాత విధానాన్ని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటిన సామూహిక సెలవు పెట్టనున్నట్లు టీఎస్‌సీపీఎస్ఈఏ జిల్లా కార్యదర్శి బి. హీరాలాల్ వెల్లడించారు. శుక్రవారం మండలంలోని అనంతారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సెలవుకు సంబంధించిన పోస్టర్లను హెచ్ఎం మోహన్‌లాల్, సంఘ నాయకులు ఆవిష్కరించారు. సీనియర్ ఉపాధ్యాయుడు మోహన్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు వరకు ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏటీఎఫ్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణయ్య, చిట్టిబాబు, సైదులు, రాఘవ, రంగ్య, వెంకన్న, శేషమ్మ, మేరీ, అక్కమ్మ, రూప, విజయ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

మూడో రోజుకు తపాల ఉద్యోగుల సమ్మె

అశ్వారావుపేటటౌన్: అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరింది. సమ్మె కారణంగా కార్యాలయంలో సేవలు నిలిచిపోయాయి అశ్వారావుపేట తపాలయ కార్యాలయంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. సివిల్ సర్వెంట్ హోదాతో పాటు ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణేశ్వరావు, దుర్గాప్రసాద రావు, పాశం రామారావు, యాకూబ్, ఫైజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పేరాయిగూడెంలో పారిశుధ్య నిర్వహణ పనులు

అశ్వారావుపేట రూరల్: మండలంలోని పేరాయిగూడెం పంచాయతీలోని బీఎస్ఆర్ నగర్‌లో పంచాయతీ అధికారులు, పాలకులు శుక్రవారం పారిశుధ్య నిర్వహణ పనులు చేయించారు. కాలనీలోని రహదారిపైకి మురుగునీరు ప్రవహించి ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో ఎక్స్‌కవేటర్ ద్వారా కాలువను శుభ్రం చేయించామని సర్పంచ్ నార్లపాటి సత్యావతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి

అశ్వారావుపేట టౌన్: సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 367 జయంతిని శుక్రవారం పట్టణంలోని గౌడ బజారులో ఘనంగా నిర్వహించారు.ముందుగా గౌడ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఉడా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పాపన్న గౌడ్ జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి తాహసీల్దార్ కార్యాలయంలో డిటి విల్సన్ బాబుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి సాంబశివరావు, సత్తిబాబు, సూరి, ఉడా దుర్గా ప్రసాద్, ఆరేపల్లి రాంబాబు, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, నాగరాజు, నరేష్, గోపి, శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ



అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి: పాపన్నగౌడ్ జయంతి వేడుకలు శుక్రవారం అన్నపురెడ్డిపల్లిలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు వర్సా.వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంకమ్మగుడి ప్రాంగణంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు బొల్లికొండ సత్యనారాయణ, పానుగంటి రాఘవులు, గుజ్జు పూర్ణచంద్రరావు, కోటేశ్వరరావు, నర్సింహ, వర్సా శ్రీను పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

ములకలపల్లి: శ్రావణమాసం ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకుని మహిళలు వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. కలశంపెట్టి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి గౌరమ్మకు పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. ముత్తైదువులకు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.

చంద్రుగొండ: చివరి శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పలు గ్రామాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు, పూజలు చేశారు. అనంతరం వాయినాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధాన ఆలయాల్లో కుంకుమ పూజ, ప్రత్యేక అభిషేకాలు చేశారు.



చంద్రుగొండలో పూజలు చేస్తున్న దృశ్యం

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు

2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు

3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు

4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు

5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు

6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547


7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96

8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150

9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30

10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219

11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10

12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు

13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు

14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE

15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP

16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: -------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు

17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న

19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36

20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG

21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు

22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ

24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు

25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన

26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు

27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు


28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు

29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

5	9	17
32	63	125
86	171	?


ఎ) 346 బి) 348 సి) 341 డి) 382

30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి



ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B

32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E

33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K


34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J

35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A

36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54

37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23

38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F

39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F

40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45

41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై

42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు

43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు

44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) బి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: **30**
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఎఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్‌ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **80**
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. ఈల్ అనేది ఒక ....
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. 'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. 'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. 'కానిబాల్స్' అంటే?
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. కింది వాటిలో జలచర క్షీరదం?
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. కింది వాటిలో అవశేష అవయవం?
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. 'మస్క్యులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. చేప ప్రధాన విసర్జక పదార్థం?
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. కింది వాటిలో చేపల లక్షణం కానిది?
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. 'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్, మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. కింది వాటిలో ఎగిరే చేప ఏది?
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. 'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. పాలలో ఉండే ప్రోటీన్ ఏది?
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. కింది వాటిని జతపరచండి.
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. 'పెప్సిన్' అనేది ఒక ......
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. పాలలో లభించని పోషక పదార్థం?
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?
ఎ) విటమిన్-సి
బి) విటమిన్-ఇ
సి) విటమిన్-డి
డి) విటమిన్-ఎ



47. మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?
ఎ) విటమిన్-డి బి) విటమిన్-సి
సి) విటమిన్-కె డి) విటమిన్-ఎ
48. బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జీఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**‌కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్‌టి, జనరల్ మెడిసిన్, మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

ఎడతెరిపిలేని వాన

జిల్లావ్యాప్తంగా ముసురు

తాలిపేరు ప్రాజెక్టు ఆరు గేట్ల ఎత్తివేత



కొత్తగూడెంలోని అండర్‌బ్రిడ్జి కిందకు నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం



కొత్తగూడెం సూపర్‌బజారు సెంటరులో వర్షం కురుస్తున్న దృశ్యం



ములకలపల్లిలో రహదారిపై వరదనీరు

(కొత్తగూడెం-ఆంధ్రజ్యోతి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా శుక్రవారం ముసురు పట్టుకొంది. ఉదయం నుంచి సాయంత్రం దాకా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో చెరువులు జలకళ సంతరించుకొన్నాయి. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవామంతో పాల్వంచ మండలంలోని కిన్నెరసాని రిజర్వాయర్ నీటిమట్టం పెరిగింది. ప్రస్తుతం నీటిమట్టం 406అడుగులకు చేరింది. మరింత నీరు చేరితే గేట్లు ఎత్తుతామని అధికారులు చెబుతున్నారు. లోతట్టు ప్రాంత వాసులకు ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. సింగభూపాలెం చెరువుకు సైతం పూర్తిస్థాయిలో నీరు చేరడంతో జలకళ సంతరించుకొంది.

బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

కొత్తగూడెం, ఇల్లెందు,మణుగూరు సింగరేణి ఏరియా పరిధిలో ఓపెన్‌కాస్టు బొగ్గుఉత్పత్తికి సైతం అంతరాయం ఏర్పడింది. రోజుకు 50వేల టన్నులకు బదులు 25వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే జరిగినట్లు సమాచారం. సింగరేణి ఓపెన్‌కాస్టు గనుల్లో ఓవర్‌బర్డెన్ పనులకు ఆటంకం జరిగింది.

జిల్లాలో శుక్రవారం పడిన వర్షం వివరాలు

1. పినపాక	8.6 మి.మీ
2. చర్ల	7.8 మి.మీ
3. దుమ్ముగూడెం	30.4 మి.మీ
4. అశ్వాపురం	13.0 మి.మీ
5. మణుగూరు	10.4 మి.మీ
6. గుండాల	4.4 మి.మీ
7. ఇల్లెందు	15.2 మి.మీ
8. టేకులపల్లి	3.2 మి.మీ
9. జూలూరుపాడు	8.8 మి.మీ
10. చంద్రుగొండ	3.8 మి.మీ
11. కొత్తగూడెం	4.4 మి.మీ
12. పాల్వంచ	16.6 మి.మీ
13. బూర్గంపాడు	8.6 మి.మీ
14. భద్రాచలం	11.8 మి.మీ
15. ములకలపల్లి	14.4 మి.మీ
16. దమ్మపేట	25.4 మి.మీ
17 అశ్వారావుపేట	9.2 మి.మీ
మొత్తం	196.0 మి.మీ
సగటున	11.5 మి.మీ

బొగ్గు ఉత్పత్తి చేసే యంత్రాలు గనుల్లోకి వెళ్లలేకపోవడం వల్ల పనులు నిలిపివేశారు. ప్రాజెక్టులోకి చేరిన నీటిని మోటార్ల ద్వారా తోడుతున్నారు. భద్రాచలం, పాల్వంచ, మణుగూరు, ఇల్లెందు, కొత్తగూడెం పట్టణాల్లోని రోడ్లపై నీరు నిలిచి డ్రెయినేజీలు పొంగి ప్రవహించాయి. కొత్తగూడెంలోని రైల్వేఅండర్‌బ్రిడ్జి కింద నీరు చేరడం వల్ల పలు వాహనదారులకుఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లో రహదారుల్లో నీరు నిలిచిపోయింది.

పత్తి రైతుల్లో ఆందోళన

ఈ ఏడాది 1.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగయింది. గతంలో కురిసిన వర్షాలకు పంట ఏపుగా పెరిగింది. ప్రస్తుతం పూత, కాత దశలో ఉంది. అక్కడక్కడా గులాబీ పురుగు వాటిల్లుతోందని రైతులు అంటున్నారు. ఇప్పటికే పురుగుమందులు పిచికారీ చేశారు. వర్షం మరో రెండు లేదా మూడు రోజులు కొనసాగితే పత్తికి కోలుకోలేని దెబ్బ తగులుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తాలిపేరు పరవళ్లు

ప్రాజెక్టు ఆరు గేట్ల ఎత్తివేత

8170 క్యూసెక్కుల నీరు విడుదల

చర్ల: అల్పపీడన ద్రోణికారణంగా శుక్రవారం తెల్లవారు జామునుండి చత్తీస్‌ఘడ్, చర్ల మండలంలో భారీ గా వర్షం కురుస్తోంది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టులోకి భారీ గా వరదనీరు వస్తోంది. పరిస్థితిని అంచనా వేస్తున్న అధికారులు శుక్రవారం సాయంత్రం ప్రాజెక్టు 25 గేట్ల లో 6 గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి 8170 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఎడతెరిపి లేని వర్షం కారణంగా చర్ల మండలంలోని రోటింతవాగు, జెర్రిపోతుల వాగు, తరివాగులు పొంగి పొర్లుతున్నాయి. అలాగే చత్తీస్‌ఘడ్ లోని చింతవాగు, గలగం వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో తాలిపేరు ప్రాజెక్టులోని నీటి మట్టం ఘణనీయంగా పెరుగుతోంది. తాలిపేరు ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటి మట్టం 73,30 మీటర్లు గా ఉంది. చత్తీస్‌ఘడ్ లో భారీగా వర్షం పడుతుందని శుక్రవారం అర్ధరాత్రికి, శనివారం ఉదయం నాటికి ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని ప్రాజెక్టు సిబ్బంది తెలిపారు.



పొంగి ప్రవహిస్తున్న జల్లేరవాగు



ఇల్లెందులో జోరు వాన



అలుగుపడ్డ మసివాగు కట్టచెరువు



సుభాష్‌నగర్‌లో నిలిచిన వర్షపు నీరు

ఫారెస్ట్ అతిథి గృహాన్ని ప్రారంభించిన

ఎండీ చందన్ మిత్ర

ములకలపల్లి: మండల కేంద్రమైన ములకలపల్లిలో ఇటీవల పునరుద్ధరించిన ఫారెస్ట్ అతిథి గృహాన్ని శుక్రవారం కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) చందన్ మిత్ర ప్రారంభించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ముందుగా మండలంలోని హార్వెస్టింగ్ ప్లాంటేషన్‌లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట కొత్తగూడెం డీఎం స్కై ల్యాబ్, ప్లాంటేషన్ మేనేజర్ కవిత, నాగరాజు, చంద్రకళ, తాజుద్దీన్ పాల్గొన్నారు.



గెస్ట్ హౌస్‌ను ప్రారంభిస్తున్న ఎండీ చందన్ మిత్ర

సుమధుర దృశ్యం

- ఒక్క క్లిక్ వేవేల భావాల సమాహారం

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

కరిగిపోని కాలాన్ని పదికాలాల పాటు ఒడిసిపట్టి కళ్లముందు సాక్షాత్కరింప చేసేది ఫొటో... నిన్నటి జ్ఞాపకాలను రేపటికి సజీవంగా నిలుపుతుం ఫొటో... వేయి భావాల సమాహారం ఫొటో.. ఒకప్పుడు ఫోటో అంటే అదేదో గొప్పింటి వాళ్లకే అవకాశం దక్కింది... కానీ నేటి సమాజంలో సెల్‌ఫోన్‌తో కూడా అరుదైన చిత్రాలు తీస్తున్నారు. ఒకప్పుడు కెమెరాలు.. స్టిల్‌కెమెరాలతో వృత్తిగా ఎంచుకున్న వ్యక్తులకు మాత్రమే ఫొటోలు తీసే అవకాశం ఉండేది. కానీ నేడు ప్రతి పనికీ ఫొటో జతయ్యింది. ఒక్క మాటలో చెప్పాలంటే మరిచిపోలేని మధుర జ్ఞాపకాలను పదిలంగా నిలిపేది.. కాలంతో పాటు మనముందు కదిలిపోతున్న అపురూప దృశ్యాలను కళ్లముందు సాక్షాత్కరింప చేసేదే ఫొటోగ్రఫీ. నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మంత్రముగ్ధులను చేసే కొన్ని ఫొటోలు మీకోసం..

- ఖమ్మం కలెక్టరేట్, కొత్తగూడెం నెట్‌వర్క్


చేపల పులుసు భలే రుచి
చిత్రం: మణికుమార్, ఆంధ్రజ్యోతి, చర్ల


చిట్టిచేతులు.. కూచిపూడి భంగిమలు..
చిత్రం: తారక్, ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం కల్చరల్




చిటపట చినుకులు.. ఐకమత్యానికి ఈ బాలికలు చిహ్నాలు:
ఫొటో: శ్రీపాద శ్రీధర్, ఆంధ్రజ్యోతి, భద్రాచలం



ఆకలి రుచి ఎరుగదు:
ఫొటో: రైసాబ్, మణుగూరు


మకరంద ఆస్వాదనలో..
ఫొటో: మల్యాల శేఖర్
ఆంధ్రజ్యోతిఫొటోగ్రాఫర్
కొత్తగూడెం


బతుకు నావకు ఈ తెప్పే ఆధారం:
ఫొటో: మేడా సూర్యప్రసాద్, ఆంధ్రజ్యోతి, వైరా


శ్రమైక జీవన సౌందర్యం:
ఫొటో: వీరమోహన్, ఆంధ్రజ్యోతి, ఇల్లెందుటౌన్



నారుకు చీర రక్ష:
ఫొటో: మారుడి చంద్రశేఖర్‌రెడ్డి
ఆంధ్రజ్యోతి, బూర్గంపాడు


ఆకాశం ఎందుకో ఎర్రబడ్డది
ఫొటో: కృష్ణమాచారి,
ఆంధ్రజ్యోతి ఏన్కూరు


హెచ్చరిక సూచికగా 'కొబ్బరిమట్ట' : ఫొటో: కనకు వెంకటేశ్వర్లు, ఆంధ్రజ్యోతి, సారపాక


ఊరంతా చేపల వేటలో ... ఫొటో: శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి, కరకగూడెం

● అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఫోటోగ్రాఫర్ 'షరీఫ్'



భద్రాచలం: భద్రాచలానికి చెందిన ప్రముఖ ఫొటోగ్రాఫర్ ఎస్కే. షరీఫ్ జాతీయస్థాయిలో మరోసారి తనప్రతిభను చాటారు. జాతీయ స్థాయిలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కాంపిటీషన్‌లో కలర్ సెక్షన్ విభాగంలో బెస్ట్‌ఇమేజ్ అవార్డుకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా విజయవాడలోని అమరావతి కల్చరల్ సెంటర్లో ఆ సంస్థ చైర్మన్ రోపి శర్మ శుక్రవారం షరీఫ్‌కు అవార్డు అందజేశారు. కలర్‌ఫుల్ స్మైల్ అనే చిత్రానికి ఆయన ఈ అవార్డును సాధించారు. అదే విధంగా ఫొటో జర్నలిజం విభాగంలో నోఛాన్స్ అనే చిత్రానికి సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ లభించింది. అలాగే ఆయన తీసిన ఎనిమిది చిత్రాలకు ప్రశంసాపత్రాలు లభించాయి.

● చావా సంపత్‌కు జాతీయ అవార్డు


జాతీయ అవార్డును అందుకుంటున్న చావాసంపత్‌కుమార్

ఖమ్మం కలెక్టరేట్ : ఫొటోగ్రఫీలో ఖమ్మానికి చెందిన చావాసంపత్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డుతో పాటు ఎఫ్ఐసీఎస్ ఫెలోషిప్‌ను అందుకున్నారు. 'ఆదివాసీల నాగరికత, పండుగలు' అనే అంశంపై దేశవ్యాప్తంగా ఈ అవార్డుకు ముగ్గురు ఎంపికవగా.. రాష్ట్రం నుంచి సంపత్ ఒక్కరే ఎంపికవడం విశేషం. అంతర్జాతీయ స్థాయి గౌరవ పురస్కారంతో పాటు గతంలో ప్రకటించిన ఐఐపీసీ ప్రకటించిన రెండు జాతీయ అవార్డులు అందుకోనున్నారు. సంపత్‌కు మార్‌కు గతేడాది కూడా ఫొటోగ్రఫీలో జాతీ య, అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు.

● ఖమ్మం ఫొటో జర్నలిస్టుకు ఉత్తమ పురస్కారం



ఖమ్మం సాంస్కృతికం : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ ఫొటో జర్నలిస్టుల సంఘం నిర్వహించిన పోటీలో ప్రముఖ ఫొటో జర్నలిస్టు గోటు నాగేశ్వరరావు ఉత్తమ ఫొటో జర్నలిస్టు పురస్కారానికి ఎంపికయ్యారు. పల్లె అందాలు విభాగంలో తీసిన ఫొటోకు గాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఈ నెల 14న హైదరాబాద్‌లో ప్రారంభమైన ఫొటో ప్రదర్శన శనివారం ముగియనుంది. శనివారం జరిగే బహుమతుల ప్రదానోత్సవంలో నాగేశ్వరరావు ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. దీంతోపాటు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఆయన ఉత్తమ ఫొటో జర్నలిస్టుగా ఎంపికయ్యారు. ఇలా రెండు పురస్కారాలకు ఎంపికైన నాగేశ్వరరావుకు పలువురు అభినందనలు తెలిపారు.

స్వచ్ఛ నెలవులు



- స్వచ్ఛభారత్‌లో మేటిగా నిలిచిన సర్కారు పాఠశాలలు
- సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి, మల్లవరం, కారేపల్లి ప్రభుత్వ బడులకు జాతీయ పురస్కారాలు
- సెప్టెంబరు ఒకటిన ఢిల్లీలో నగదు బహుమతి ప్రదానం
- జిల్లానుంచి జాతీయ స్థాయికి నాలుగు పాఠశాలలు

స్వచ్ఛతలో మేటిగా నిలిచిన పాఠశాలలకు సెప్టెంబరు ఒకటిన దేశరాజధాని ఢిల్లీలో రూ.50వేల ప్రోత్సాహక బహుమతి, ప్రశంసాపత్రాన్ని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తారు. మన రాష్ట్రంలో 14పాఠశాలలు జాతీయ పురస్కారానికి ఎంపిక కాగా వాటిలో ఖమ్మంజిల్లా పరిధిలో పాఠశాలలు ఉండటం విశేషం. నేలకొండపల్లి మండలంలోని సింగారెడ్డిపాలెం బాలికల పాఠశాల, నేలకొండపల్లి సాంఘిక సంక్షేమ గురుకులం, తల్లాడ మండలంలోని మల్లవరం ప్రాథమిక పాఠశాల, కారేపల్లి పాఠశాలు స్వచ్ఛతలో జాతీయ స్థాయిలో మెరిశాయి. 2015-2016లో జాతీయస్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాల పోర్టల్‌ను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రారంభించింది. ఆపోర్టల్‌లో చాలా పాఠశాలల బాధ్యులు తమ స్వచ్ఛత కార్యక్రమాల గురించి అప్‌లోడ్ చేశారు.

'వర'మిచ్చిన సమష్టికృషి


మల్లవరం ప్రాథమిక పాఠశాల

తల్లాడ: మండలంలోని మల్లవరం ప్రాథమిక పాఠశాల జాతీయస్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికై ప్రత్యేకతను చాటుకుంది. మల్లవరం దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ సభ్యులు విస్తృతస్థాయిలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈప్రభావం మల్లవరం ప్రాథమిక పాఠశాలపై పడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటగిరి రాధ, తోటి ఉపాధ్యాయుల నిరంతర కృషి, పాఠశాల దత్తత స్వీకర్త దుగ్గిదేవర శ్రీరఘునందన్ సహాయం, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్ సభ్యులు, గ్రామస్థుల సహకారంతో పాఠశాలకు అరుదైన పురస్కారం లభించింది. పాఠశాలలో బాలబాలికలకు వేర్వేరుగా మూత్రశాలలు నిర్మించారు. ఇంకుడుగుంత, కంపోస్టు డంపింగ్ మినీయార్డు, చేతులు కడుక్కొనేందుకు వాటర్‌ట్యాప్‌లు ఏర్పాటుచేశారు. ప్రతీ తరగతి గదికి చెత్తకుండీల ఏర్పాటు, పాఠశాల ప్రాంగణంలో మొక్కల పెంచారు.



సమష్టి కృషి ఫలితమే పురస్కారం
కోటగిరి రాధ, ప్రధానోపాధ్యాయురాలు

మల్లవరం ప్రాథమిక పాఠశాల జాతీయస్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక కావడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. పాఠశాల జాతీయస్థాయి పురస్కారానికి ఎంపిక కావడంలో ఉపాధ్యాయులు, దత్తత స్వీకర్త శ్రీరఘునందన్ సహాయం, సర్పంచ్, గ్రామస్థుల ప్రోత్సాహం మరువలేనిది.



మండలానికే గర్వకారణం
ఎన్.దామోదర్‌ప్రసాద్, ఎంఈవో

జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి మల్లవరం పాఠశాల ఎంపిక కావడం తల్లాడ మండలానికి ఎంతో గర్వకారణం. పాఠశాల ఎంపిక కోసం కృషిచేసిన ప్రధానోపాధ్యాయురాలు కోటగిరి రాధ, దత్తత స్వీకర్త శ్రీరఘునందన్ సహాయం, దాసరి వీరభద్రరావు యూత్‌క్లబ్, గ్రామస్థులకు కృతజ్ఞతలు.

గండగలపాడు యూపీఎస్‌కు..

వైరా: మండలంలోని సోమవరం(వైరా) మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని గండగలపాడు ప్రాథమికోన్నత పాఠశాల జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైంది. పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థులు చేతుల శుభ్రత, విద్యార్థుల శుభ్రత, పచ్చదనం, ఇంకుడుగుంతల నిర్మాణం వంటి కార్యక్రమాల నిర్వహణలో ఈ పాఠశాల ముందంజలో ఉంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.వీరకుమారి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ నాగేంద్రమ్మ, ఉపాధ్యాయుల కృషి, గ్రామస్థులు, పలువురు దాతల సహకారం, ప్రోత్సాహం కూడా ఈ సక్రమ నిర్వహణకు తోడైంది. జాతీయ స్వచ్ఛ పురస్కారానికి పాఠశాల ఎంపిక కావడం పట్ల ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయురాలు వీరకుమారి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్‌పర్సన్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

కారేపల్లి మోడల్ స్కూల్‌కు జాతీయ పురస్కారం

కారేపల్లి: జాతీయ స్వచ్ఛ విద్యాలయం పురస్కారానికి తెలంగాణ మోడల్ స్కూల్ ఎంపికైంది. పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రం, తాగునీరు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవడానికి ఉన్న సౌకర్యాలను పరిగణనలోకి తీసుకున్న కేంద్రం జాతీయ పురస్కారానికి ఎంపికచేసింది. పరిశుభ్రతలో మిన్నగా ఉండటంతో పాటు విద్యార్థులకు మంచి అలవాట్లను నేర్పించినందుకు పురస్కారం లభించింది.


మోడల్ పాఠశాల భవనం



చాలా సంతోషంగావుంది
ఎండీ అక్తర్, ప్రిన్సిపాల్

తమ పాఠశాల జాతీయస్వచ్ఛ విద్యాలయంగా ఎంపికైనందుకు చాల సంతోషంగా వుంది.తమతోపాటు పాఠశాల సిబ్బంది ఎంతో కష్టపడి పనిచేస్తుపాఠశాలను ఈ స్థాయికి తీసుక వచ్చాం. మునుముందు మరిన్ని జాతీయస్థాయి అవార్డులు తీసుకుంటాం.

స్వచ్ఛతలో సింగమే..

నేలకొండపల్లి: జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయం పురస్కారానికి నేలకొండపల్లి సింగారెడ్డిపాలెం బాలికల పాఠశాల ఎంపికైంది. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని కాకుండా ఉపాధ్యాయు లు, విద్యార్థినులు స్వచ్ఛత కార్యాచరణ రూపొందించారు. స్కూల్లో ఒక టీంను ఏర్పాటుచేసుకొని నిరంతరపర్యవేక్షణలో మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత పాటించారు. దీంతో స్వచ్ఛవిద్యాలయ పురస్కారానికి ఈ పాఠశాల ఎంపికైంది. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, సబ్బు తో చేతుల శుభ్రత, విద్యార్థుల్లో మార్పు, ప్రవర్తనలో మార్పును కలిగించడంతోక్రమశిక్షణ, సమయపాలన నేర్పుతూ స్వచ్ఛ విద్యాలయం పురస్కారాన్ని అందుకొనేందుకు సన్నద్ధమైంది.


నేలకొండపల్లిలోని సింగారెడ్డిపాలెం బాలికల పాఠశాల

పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది
విశ్వరాణి, పాఠశాల ప్రిన్సిపాల్

జాతీయస్థాయిలో మా పాఠశాలకు గుర్తింపురావడం చాలా సంతోషాన్ని కలిగించింది. ఉపాధ్యాయులు, విద్యార్థినుల సమష్టి కృషితో ఈ అవార్డును అందిపుచ్చుకున్నాం. ప్రభుత్వం ఇచ్చే అవార్డుతోపాటు రూ.50వేల నగదును పాఠశాల కోసం వినియోగిస్తాం.

డివిజన్ వ్యాప్తంగా కొనసాగుతున్న ఎంఆర్ టీకా

పాల్వంచ టౌన్: మిజిల్స్ రూబెల్లా టీకాల కార్యక్రమం పట్టణం, మండలంలో రెండో రోజు శుక్రవారం కొనసాగింది. మండలంలోని 12 పాఠశాల్లో 1,172మంది, పట్టణ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో 100మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మానిటరింగ్ అధికారి డాక్టర్ శ్రీ కృష్ణ, ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వీరబాబు పరిశీలించారు. జగన్నాధపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి పర్యవేక్షణలో డాక్టర్ స్వప్న, ఏఎన్‌ఎంలు లక్ష్మి, సుజాత, నాగవేణి, రాధా, పద్మ, కమల, శ్యామల, సావిత్రి, రమాదేవి, జ్యోతి, ఇందిర, వసంత, వరలక్ష్మి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వదలని వాన..

● లోతట్టు ప్రాంతాలు, వీధులు జలమయం ● ఇబ్బందులు పడ్డ ప్రజలు ● రాకపోకలకు అంతరాయం

కొత్తగూడెం: కొత్తగూడెం పట్టణంలో శుక్రవారం తెల్లవారు జామునుంచి జోరు వాన కురిసింది. వదలకుండా కురిసిన వర్షంతో వీధులు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు వరదతో నిండిపోయాయి. డ్రెయిన్లు పొంగిపొర్లాయి. రైల్వే అండర్ బ్రిడ్జీ కింద చేరిన నీటితో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

జూలూరుపాడు: జూలూరుపాడు మండల వ్యాప్తంగా జోరువాన కురిసింది. మండలం లోని వెంగన్నపాలెం, గుండెపూడి, వినోభానగర్, పాపకొల్లు, బేతాళపాడు, కొమ్ముగూడెం, పడమటనర్సాపురం, గ్రామాల్లో వర్షం కురిసింది. ఈ వర్షం మెట్ట పంటలతో పాటు వరి, మిరప పంటల సాగుకు ఎంతో ఉపయోగపడుతుందనీ రైతులు హర్షం వ్యక్తం చేశారు.




కొత్తగూడెం సూపర్‌బజార్ సెంటర్లో..



బస్‌షెల్టర్‌ను ఆశ్రయించిన దృశ్యం



కిన్నెరసాని రిజర్వాయర్‌లోకి చేరిన వర్షపునీరు



వర్షంలో వృద్ధురాలు

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: వాసుకి
- మహేశ్వరి: నేనే రాజు.. నేనే మంత్రి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
శనివారం డ్యూటీ డాక్టర్
రూబీజాక్సన్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 18న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 25న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	35
పచ్చిమిర్చి	30	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	35
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	30	చామగడ్డ	50
కాకరకాయ	30	అలుగడ్డ	20
బోడకాకర	120	క్యారెట్	70
బీరకాయ	25	తెల్లవంకాయ	30
దొండకాయ	20	తోటకూర	3
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	15	చుక్కకూర	3
సొరకాయ	15	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

బీఎంఎస్ పోరాట ఫలితమే
వేతనాల పెంపు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం : కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు 180 రోజులకు పెంచడం తమ పోరాట ఫలితమేనని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) అధ్యక్షుడు చింతల సూర్యానారాయణ, ప్రధాన కార్యదర్శి పి. మాధవ నాయక్ అన్నారు. గురువారం బీఎంఎస్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు.కొంత కాలంగా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.359లు ఇవ్వాలని బీఎంఎస్ పోరాటం చేయడంతో యాజమాన్యం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పెరుగుదల సివిక్స్ మెయింటనెన్స్ కార్మికులకు వర్తింపజేస్తారన్నారు. ఈ మేరకు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. శిశు సంరక్షణ సెలవులు కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఇందుకు సహకరించిన కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయులు, బీజేపీ శాసనసభా పక్ష నాయకులు జి. కిషన్ రెడ్డి, సింగరేణి కార్మికుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేట్ కమిటీ సభ్యులు ఎం. శ్రీనివాస్, డి. బాబురావు, కే. ఓదయ్య, ఇ. చంద్రశేఖర్, కమల్ సింగ్, బండా కుమారస్వామి, వై. మోహన్‌రావు, వీరయ్య, సాంబయ్య, బండా కోటి, సయ్యద్ యాకుబుద్దీన్, రాంచందర్ పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌పై అవిశ్వాసం పెట్టండి

● ఆర్డీవోకు వార్డు సభ్యుల వినతి

లక్ష్మీదేవిపల్లి: లక్ష్మీదేవిపల్లి పంచాయతీ ఉపసర్పంచ్‌గా కాంగ్రెస్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అన్వర్‌పాషాపై అవిశ్వాసం పెట్టి తొలగించాలని పలువురు వార్డు సభ్యులు కొత్తగూడెం ఆర్డీవో రవీంద్ర నాథ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.మెజార్టీ సభ్యుల ఆమోదం అతనికి లేదని, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి ఉపసర్పంచ్‌గా భాద్యతల నుంచి తొలగించాలని కోరారు. పది మంది వార్డు సభ్యుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. ఆర్డీవోను కలిసిన వారిలో వార్డు సభ్యులు టి.రజాక్, బాలకృష్ణ, డి. హైమ, ఎం. సమ్మక్క, పి. భారతి, తేజావత్ జానకీ, బి. రమాదేవి, బి. సునీత తదితరులు ఉన్నారు.



వినతిప్రతం అందచేస్తున్న వార్డుసభ్యులు

అండగా ఉంటాం..

● కాంట్రాక్టు కార్మికుడు నాగేశ్వరరావు కుటుంబానికి కూనంనేని పరామర్శ

పాల్వంచ టౌన్: కేటీపీఎస్‌లో కాంట్రాక్టు కార్మికునిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన కేశబోయిన నాగేశ్వరరావు కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము అండగా ఉంటామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం బొల్లోరుగూడెంలోని నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని విధాలా సహాకరిస్తానని కుటుంబసభ్యులకు భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాషా, జిల్లా కార్యవర్గసభ్యులు ముత్యాల విశ్వనాధం, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, డి. నాగాచారి, కె. శ్రీరాములు తదితరులు ఉన్నారు.



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కూనంనేని సాంబశివరావు తదితరులు

పాపన్నగౌడ్ జయంతి

● విద్యార్థులకు అన్నదానం

కొత్తగూడెం టౌన్: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 367వ జయంతిని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి రాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం బూడిదగడ్డలోని స్నేహలత-సంధ్యలత అనాథ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అన్నదానం చేశారు. అనంతరం రాజు గౌడ్ మాట్లాడారు. సర్వార్ పాపన్న గొప్ప దేశ భక్తుడని, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పోరాడిన మహాయోధుడని కొనియాడారు. పాపన్న గౌడ్ విగ్రహాలను తెలంగాణ 31 జిల్లాల్లో ఏర్పాటు చేయాలన్నారు. గీత కార్మికులకు సమాఖ్య ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదా శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. నాగభూషణం, జిల్లా, మండల నాయకులు బొమ్మగాని నాగరాజు, బండి నరేష్ గౌడ్, పూదరి శ్రీనివాస్‌గౌడ్, పెండెం వీరబాబు, అనగోని బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



అనాథ శరణాలయంలో అన్నదానం దృశ్యం

విలీన జాబితాలో స్థానం కల్పించాలి

● కేటీపీఎస్ ఎదుట బీఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా

కేటీపీఎస్(పాల్వంచ): కాంట్రాక్టు విద్యుత్ కార్మికులందరికీ విలీన జాబితాలో స్థానం కల్పించి న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దాసరి వెంకటయ్య, కట్టా మల్లికార్జున్ డిమాండ్ చేశారు. పాల్వంచ కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్(కేటీపీఎస్)ఐదోదశ ఎదుట బీఎంఎస్ అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఆరోదశ నిర్మాణంలో పనిచేసి ఏడోదశ నిర్మాణంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు విలీన జాబితాలో స్థానం కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో నాయకులు కర్మాగారం ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించారు. కాంట్రాక్టు కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత జెన్కో యాజమాన్యంపై ఉందని యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దాసరి వెంకటయ్య, కట్టా మల్లికార్జున్ అన్నారు. ఆందోళన విషయం తెలుసుకున్న పాల్వంచ పట్టణ ఎస్‌ఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. దీనిపై జెన్కో అధికారులతో మాట్లాడాలని సూచించటంతో ధర్నా విరమించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్మికులు భూక్యా వెంకటేశ్వరావు, కొండపాక శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీనివాసరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



కేటీపీఎస్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

బీజేపీలో పలువురి చేరిక

కొత్తగూడెం సాంస్కృతికం: పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు భారతీయ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తమ పార్టీలో చేరినట్లు జిల్లా ఇన్‌చార్జ్ సరంగుల అమర్‌నాథ్ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, కేంద్ర ఉప హోంశాఖ మంత్రి హన్సిరాజ్ గంగారం పాల్గొన్నారన్నారు. వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, మోడీ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని, ఈ నేపథ్యంలో బీజేపీలో చేరుతున్నారని లక్ష్మణ్ పేర్కొనట్టు ఆయన తెలిపారు.



ఆసరా కోసం..

- పింఛన్ మంజూరైనా.. డబ్బు రాని వైనం
- నిత్యం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- నాలుగు నెలలుగా 400 మంది ఎదురుచూపు

ఆసరా పింఛన్ కోసం నాలుగు నెలలుగా పడిగాపులు కాస్తున్నా ఫలితం దక్కక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు దయనీయ పరిస్థితిల్లో ఉన్నారు. పింఛన్‌కు అర్హులుగా సర్కార్ గుర్తించి, పింఛన్ మంజూరై నాలుగు నెలలు గడిచినా పైసా కూడా దరిచేరని నిర్భాగ్యులు. పింఛన్ సొమ్ము కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు.

జూలూరుపాడు: జూలూరుపాడు మండల వ్యాప్తంగా సుమారు 400ల మంది నాలుగు నెలల క్రితం పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారిని అర్హులుగా ప్రకటిస్తూ ప్రభు త్వం మంజూరు చేసింది. నిధులు విడుదల చేయక పోవడంతో చిల్లిగవ్వ అందుకోలేకపోతున్నారు. పింఛన్ సొమ్ము ఎప్పుడు వస్తుందోనని వారు ఆశగా ఎదురు చూసు_్తన్నారు. ఇప్పటికే మండలంలో 3,501 మంది పింఛన్ లబ్ధిదారులున్నారు. కొత్తగా 400ల మందిని కొత్త జాబితా ద్వారా ప్రకటించినా సొమ్ము అందడం లేదు. పింఛన్ మంజూరు చేసినా తమ ఖాతాలలో సొమ్ము జమకాకపోవడంతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. ప్రతి నెలా కార్యాలయానికి వచ్చి అధికారులను కలవడానికి గంటల కొద్ది పడిగాపులు కాస్తున్నారు. తమకు అధికారుల నుంచి సరైన సమాధానం రాక అసంతృప్తి చెందుతున్నారు. కాగా.. పింఛన్‌లను మంజూరి చేసి ప్రభుత్వం నిధులను మంజూరి చేయకపోవడంలో గల ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలోనే అట్టి పింఛన్ సొమ్ము జమ అవుతుందని అధికారులు చెబుతున్నారు.

మంజూరైనా.. డబ్బు రావట్లే

నా భర్త ఐదు నెలల క్రితం చనిపో యాడు. అధికారులు పింఛన్ మంజూరైందని చెపుతున్నారు కానీ డబ్బులు మాత్రం అందడం లేదు. ఇంకా ఎన్ని నెలలు ఇలా వేచి ఉండాలో కూడా అర్థం కావడం లేదు.

- మాణిక్యం (వితంతువు, వెంగన్నపాలెం)

ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేదు

ఇప్పటికిఆరేడు సార్లు దరఖాస్తు చేశాను. అయినా ఫలితం లేదు. అధికారులేమో వస్తుందంటున్నారు.ఆసరా కోసం రెండేళ్లుగా ఎదురు చూస్తున్నాను. వస్తుందో..రాదో కూడా తెలీడం లేదు.

- పిల్లి భిక్షం(వృద్ధుడు, జూలూరుపాడు)

నిధుల విడుదలే ఆలస్యం..

కొత్తగా ఆసరా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులందరికి నిధులు విడుదల కాగానే వారి వారి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ అవుతుంది. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

- బి.భారతి, ఎంపీడీవో

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు

జూలూరుపాడు: మండలంలోని వెంగన్నపాలెం గ్రామ శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. శ్రావణ మాసం ముగుస్తున్న సందర్భంగా ఆలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వెంగన్నపాలెం, గుండెపుడి, పిఎన్ పురం, పాపకొల్లు, జూలూరుపాడు మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజారి శ్రీశైల పతి వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహింపజేశారు.

పాల్వంచ: పాల్వంచ బొల్లోరుగూడెం సరస్వతి మందిర్‌లో శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. సుమారు 60మంది పూజలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు ఆకుల ఆనంద్, ప్రబంధకారిని సభ్యులు చిలుకూరి నాగేశ్వరరావు, అడ్మినిస్టేటివ్ ఇన్‌చార్జ్ బజ్వోజు బ్రహ్మం, సీనియర్ ఉపాధ్యాయులు దమయంతి పాల్గొన్నారు.

పాల్వంచ టౌన్: శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా భజనమందిర రామాలయంలో వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆనంద్ కుమారాచర్యులు వరలక్ష్మి వ్రత పూజలను జరిపించారు. వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు.



పాల్వంచ సరస్వతి శిశుమందిర్‌లో వ్రతం నిర్వహిస్తున్న మహిళలు

ఆయురారోగ్యాలు ప్రసాదించాలి

- తహసీల్దార్ గనియా

పాల్వంచ టౌన్: పట్టణ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించి, చల్లగా చూడాలని ముత్యాలమ్మతల్లిని వేడుకున్నానని తహసీల్దార్ గనియా తెలిపారు. శ్రావణ మాసం ఆఖరు శుక్రవారం సందర్భంగా గాంధీనగర్‌లోని ముత్యాలమ్మతల్లిని గనియా దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ ఆయనకు ఘన స్వాగతం పలికింది. అమ్మవారికి మొక్కులు చెల్లించి, వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గడ్డం భాస్కర్ దాస్, ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, కొత్తపల్లి సోమయ్య, దాట్ల బాలయ్య, భక్తులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న గనియా దంపతులు

హెల్మెట్ ధారణ బాధ్యతగా భావించండి: ఎస్ఐ

పాల్వంచ టౌన్: ద్విచక్ర వాహనదారులందరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చుని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మండల రాజు అన్నారు. ప్రముఖ హీరో చిరంజీవి 62వ జన్మదిన వేడుకలు నటరాజ్ సెంటరులో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెగాఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ ఖాసీం ఆద్వర్యంలో 15మంది వాహనదారులకు ఎస్ఐ రాజు హెల్మెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. చిరంజీవి అభిమానులు హెల్మెట్లను అందించడం అభినందనీయమన్నారు. హెల్మెట్ పెట్టుకోవడం బరువుగా భావించకుండ బాధ్యతగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ కార్య నిర్వాహక అధ్యక్షుడు విల్సన్‌బాబు, ఖాసులు, మహబూబ్, సలీమ్, సైదుమోలాపాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న చిరు అభిమాని



హెల్మెట్లు ధరించిన వాహనదారులు

- చిరు అభిమానుల రక్తదానం
- శిరస్త్రాణాల అందజేత

కొత్తగూడెం టౌన్ : ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా కొత్తగూడెంలో రాష్ట్ర చిరంజీవి యువత విల్సన్ బాబు అధ్యక్షతన ప్రభుత్వ హాస్పిటల్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సూపరింటెండెంట్ బి. జనార్దన్‌రావు, పోలీసు ఇన్‌స్పెక్టర్ డీఏఆర్ఎస్‌వీ. కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండటమేగాక మరొకరి ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు. యువత సేవా దృక్పథం అలవర్చుకోవడం అభినందనీయమన్నారు. చిరంజీవి బర్త్‌డే కేక్‌ను ఇన్‌స్పెక్టర్ ఎస్‌వీ కృష్ణ కట్ చేశారు. కేబిన్ జిమ్ అయాజ్ యూత్ వారు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, డాక్టర్ షహనాజ్, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి ఎ. రమేష్‌బాబు, కె. విష్ణుబాబు, చిరు ఫ్యాన్స్ జిల్లా నాయకులు గౌస్, శ్రీనివాస్, అయాజ్, మతీన్, వేణు, మోహన్, హరీష్, మహేష్, శ్రీకాంత్, రసూల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీ 'పారిశుధ్య విభాగం' సమాచారం

1. కమిషనర్ రవిబాబు(ఫిర్యాదుల కోసం) 9849905883
2. మేనేజర్ నూరల్‌నజీబ్ (ఫిర్యాదు కోసం) 7702007775
3. రవీందర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ 9666104016
4. శ్రీనివాస్ (1 నుంచి 12 వార్డులు) 9849667031
5. అంజాద్ (13 నుంచి 24 వార్డులు) 9290769614

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - ఫిదా
లలిత్ కళామందిర్ - జయ జానకి నాయక
శ్రీ సీతారామ - నేనే రాజు నేనే మంత్రి

చెత్తశుద్ధి ఏదీ..?

- ముందుకు సాగని స్వచ్ఛ భారత్
- లోపించిన పారిశుధ్య నిర్వహణ
- గ్రామాల్లో నిరుపయోగంగా చెత్త రిక్షాలు
- రోగాల బారిన ప్రజలు
- కన్నెత్తి చూడని అధికారులు, పాలకులు


సుదిమళ్ల పంచాయతీలో రోడ్డు పక్కనే పడేసిన చెత్త


దుర్వాసన వెదజల్లుతున్న చెత్తాచెదారం

ఇల్లెందురూరల్: దేశం అంతటా స్వచ్ఛ భారత్ నినాదంతో పరిసరాల పరిశుభ్రత వైపు అడుగేస్తుంటే జిల్లాలో అనేక గ్రామాల్లో నేటికి పారిశుధ్యం నిర్వహణ చేపట్టడం లేదు. అనేకమార్లు పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన సదస్సులు నిర్వహించే వైద్య, పాలక అధికారులు ఆదిశగా చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారు. అసలే వర్షాకాలం రోజురోజుకు ప్రబలుతున్న వ్యాధులతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వెదజల్లుత్ను దుర్గంధం

ఏజెన్సీ మండలాల్లో అనేక గ్రామాల్లో పారిశుధ్యం లోపించి రోగాలు వ్యాపిస్తున్నాయి. పంచాయతీల్లో డంపింగ్‌యార్డ్‌లు లేకపోవడంతో వీధులే డంపింగ్‌యార్డ్‌గా మారి పందులు, కుక్కలకు నిలయాలుగా మారి దుర్గంధం వేదజల్లుతున్నాయి. ఇల్లెందు మండలంలోని అనేకగ్రామాల్లో పారిశుధ్యం లోపించి ప్రజలు రోగాల పాలవుతున్నారు. చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తున్నా.. పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

లోపించిన పారిశుధ్యం

ఇల్లెందు మండలంలో ఎనిమిది పంచాయతీల్లో అనేక గ్రామాల్లో పారిశుధ్యం లోపించింది. గత నెల ప్రత్యేక పారిశుధ్య చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు తూతూ మంత్రంగా నిర్వహించారు. మండలంలోని సుదిమళ్ల, రొంపేడ్, చల్లసముద్రం, మాణిక్యారం, కొమరారం గ్రామ పంచాయతీల్లో రోడ్ల పక్కనే ఉన్న చెత్తను తొలగించకపోవడంతో దుర్గం ధం వెదజల్లుతోంది. డ్రైయినేజీలు ఉన్న శుభ్రపరిచి, బ్లీచింగ్ చేయకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఫలితంగా రోగాలు వ్యాపిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

పంచాయతీల్లో సిబ్బంది కొరత

గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహించేందుకు సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఒక్కొక్క గ్రామంలో ఒక్కరు ఇద్దరే పంచాయతీ సిబ్బంది పనిచేస్తుండటంతో పనిభారం పెరిగి పంచాయతీల్లో సమస్యలు అలుముకుంటున్నాయి. ప్రభుత్వం సిబ్బందిని నియమించకపోవడంతో గ్రామాల్లో సమస్యలను పరిష్కరించలేక పోతున్నామని తెలియజేస్తున్నారు. సిబ్బంది లేక పంచాయతీ కార్యాలయాల తాళాలు తీసేవారే కరువయ్యారంటూ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్పందించి పంచాయతీలకు సిబ్బందిని నియమించాలని కోరుతున్నారు.

నిరుపయోగంగా ట్రై సైకిళ్లు

చెత్తాచెదారాన్ని రవాణా చేసేందుకు జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ట్రై సైకిళ్లను అందజేసింది. ఇల్లెందు మండలంలోని ఎనిమిది పంచాయతీలకు 60 ట్రై సైకిళ్లు వచ్చి ఏడాదవుతుంది. వాటిని నేటికీ ఉపయోగించకపోవడంతో పంచాయతీ కార్యాలయాల్లో తుప్పు పడుతూ నిరుపయోగంగా మారాయి. చెత్త రిక్షాలను తొక్కే కార్మికులు లేకపోవడంతో ఎక్కడి చెత్తా అక్కడే ఉండిపోతుంది. అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో రూ. లక్షలతో రిక్షాలు కొనుగోలు చేసి, పారిశుధ్య నిర్వహణను పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు ఆధికారులు, పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్పందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం

- ఎంపీడీవో కనకదుర్గ

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ చేపట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాం. ఉన్న సిబ్బందితోనే అన్ని గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించాం. డంపింగ్‌యార్డ్‌లు లేక ప్రజలు వీధుల్లోనే చెత్తను వేస్తున్నారు. సిబ్బంది లేక ట్రై సైకిళ్లు నిరుపయోగంగా మారాయి. త్వరలో చర్యలు తీసుకుంటాం.


రొంపేడ్‌లో ఇదీ పరిస్థితి

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ఇల్లెందు టౌన్: ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్లోగల వాటర్ ట్యాంకు పిల్లర్‌కు ఉరి వేసుకొని మోసి అర్జున్ (28) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పట్టణంలోని 14వ నెం. బస్తీ కి చెందిన అర్జున్ మునిసిపాలిటీ వాటర్ వర్క్స్ విభాగంలో పనిచేస్తున్నాడు. శుక్రవారం విధులకు హాజరై ఇంటికి వెళ్లాడు. రాత్రి సమయంలో వాటార్ ట్యాంకు గేటు తాళం వేసి ఉన్నప్పటికీ పైనుంచి వెళ్లి ట్యాంకు పిల్లర్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఆశా'లకు మలేరియా కిట్ల పంపిణీ

- జిల్లా అదనపు మలేరియా నివారణ అధికారి వెంకటేశ్వర్లు

టేకులపల్లి: జిల్లాలోని మలేరియా ప్రభావిత గ్రామాల్లో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు మలేరియా కిట్లు పంపిణీ చేయనున్నట్టు జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సులానగర్ పీహెచ్‌సీని ఆయన సందర్శించారు. సులానగర్ పీహెచ్‌సీ పరిధిలో 106 కిట్స్ పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. మలేరియా కిట్స్ ఉపయోగించే విధానంపై ఆశాలకు శిక్షణనిచ్చి అనంతరం పంపిణీ చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారిని ఆయన ఆదేశించారు. మలేరియా కిట్ల ద్వారా జ్వరాన్ని త్వరగా నిర్ధారించి చికిత్స అదించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కీటకాజనిత వ్యాధుల నివారణ ప్రొగ్రాం కన్సల్టెంట్ తిరుపతి, ఎల్టీ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి


బొమ్మనపల్లిలో కేక్‌కట్ చేస్తున్న సంఘం నాయకులు

టేకులపల్లి: పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో మండల గౌడసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ సంఘం నాయకులు మాట్లాడారు. సమసమాజ స్థాపనే లక్ష్యంగా సర్దార్ పాపన్న గౌడ్ తన పోరాటాన్ని సాగించారన్నారు. కార్యక్రమంలో బొమ్మనపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర ధర్మయ్య, ఇల్లెందు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు నల్లమాసు రాజన్న, సొసైటీ డైరెక్టర్ యాసారపు నర్సయ్య, నాయకులు బొమ్మెర్ల రాజయ్య, యాసారపు జానయ్య, బండి రోషయ్య, రమేష్, నల్లమాసు శంకర్, మురళి, వెంటేశ్వర్లు, కోరుకొప్పుల, పాల్గొన్నారు.

ఏజెన్సీలో జోరుగా వర్షం

- పొంగుతున్న వాగులు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు


నిండుకుండలా ఇల్లెందులపాడు తాగునీటి చెరువు

ఇల్లెందు: ఇల్లెందు డివిజన్‌లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిస్తోంది. ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి, కామేపల్లి, గార్ల, బయ్యారం మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీగా వర్షం కురిసింది. కొద్దిసేపు జల్లులు, మరికొద్దిసేపు జోరువానలతో జనజీవనం తీవ్ర ఇబ్బందులకు గురైంది. విస్తారంగా కురుస్తున్న వర్షంతో వీధుల్లో నిత్యావసర సరుకుల అమ్మకాలు జరిపే చిరువ్యాపారులు ఉపాధి కోల్పోయారు. ఏజన్సీ గ్రామాల్లో వర్షం మూలంగా వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇల్లెందు పట్టణంలో జోరువాన మూలంగా ప్రజానీకం అవస్థలు పడింది. పట్టణ ప్రజలకు తాగునీరు అందించే ఇల్లెందులపాడు చెరువులోకి పెద్దఎత్తున వర్షపు నీరు చేరడంతో నిండుకుండను తలపిస్తోంది. వర్షం మూలంగా వరి, మొక్కజొన్న, పత్తి సాగుచేస్తున్న రైతులు ఊరట చెందారు. గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో విస్తారంగా కురిసిన వర్షం మలంగా మల్లన్న వాగు, కిన్నెరసాని, జల్లెరువాగులు పొంగిప్రవహిస్తున్నాయి. ఆళ్లపల్లి మండలంలో అడవిరామరం, సుద్దరేవు, ఓరాయికుంట, కర్నగూడెం, ఇప్పనపల్లి తదితర 13 గ్రామాలకు జల్లెరు వాగు పొంగి ప్రవహిస్తుండటం వలన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇల్లెందు ఏరియాలోని సింగరేణి బొగ్గు గనులకు శుక్రవారం సెలవు దినం కావడంతో బొగ్గు ఉత్పత్తి జరగలేదు.

వానొస్తే వాగు దాటాల్సిందే..!

- శిథిలావస్థలో బుగ్గవాగు వంతెన
- పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న ప్రజలు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని నెం. 2 బస్తీ బర్లపెంట ఏరియాలోని దర్గా సమీపంలో బుగ్గవాగు పొంగిపొర్లటంతో బ్రిడ్జి పై నుంచి వరద నీరు పారుతుంది. వంతెన శిథిలావస్థలో ఉండటంతోపాటు లో లెవెల్‌లో నిర్మాణం చేయడం మూలంగా చిన్నపాటి వర్షాలు వచ్చిన బ్రిడ్జి పై నుంచి వరదనీరు ప్రవహిస్తుంది. దీంతో వాగు అవతలవైపు ఉన్న ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. శుక్రవారం కురిసిన భారీ వర్షానికి సైతం వాగు పొంగిపోర్లడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వాగు దాటారు. గతంలో అనేకమార్లు బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని ఆందోళనలు, ఫిర్యాదులు చేసినప్పటికీ తమ గోడును పట్టించుకోవడంలేదని 7వ వార్డు కౌన్సిలర్ బోళ్ల సువర్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు సంభవించక ముందే అధికారులు స్పందించాలని ఆమె కోరారు. ఇప్పటికైనా వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును దాటుతున్న విద్యార్థులు